# వాస్తవం

డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక


మంగళవారం 28.07.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)


## హైడ్రా చీఫ్ రంగనాథ్‌కు మద్దతుగా రేవంత్ సర్కార్



**హైదరాబాద్, జులై 27:** హైడ్రా చీఫ్ ఎ.వి.రంగనాథ్‌ను తొలగించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. హైడ్రా చీఫ్ రంగనాథ్‌కు మద్దతుగా ప్రభుత్వం నిలవాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ అంశంలో లీగల్ ఒపీనియన్ తీసుకోవాలని ఉన్నతాధి కారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. దీంతో తెలంగాణ ఇంటెలిజెన్స్ చీఫ్ విజయ్ కుమార్‌ను న్యూఢిల్లీ పంపించారు. అలాగే గతంలో కోర్టు ధిక్కారణ పిటిషన్లను కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. హైకోర్టు తీర్పు కాపీ అందిన తర్వాత.. సింగిల్ బెంచ్ తీర్పుపై డివిజన్ బెంచ్‌కు వెళ్లాలని యోజనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.



# హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ని తొలగించండి

## హైకోర్టు సంచలన ఆదేశాలు

- 63 కోర్టు ధిక్కరణలపై న్యాయస్థానం ఆగ్రహం

“ఇన్ని ఉల్లంఘనలకు పాల్పడుతున్న **అధికారిని** ఇంకా కొనసాగిస్తే **రూల్ ఆఫ్‌లా** అదుపు తప్పుతుంది

**ఇక్కడ బాధితుడు పిటిషనర్ కాదని, స్వయంగా కోర్టేనని స్పష్టం**

3లో..

తెలంగాణ హైకోర్టు సంచలన ఆదేశాలు జారీ చేసింది. వరుస వివాదాల నేపథ్యంలో హైకోర్టు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తొలగించాలని చీఫ్ సెక్రటరీని ఆదేశించింది. అర్హత కలిగిన మరో అధికారిని నియామించాలని ఆదేశించింది. 63 కోర్టు ధిక్కరణలపై ఉన్నత న్యాయ స్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇన్ని ఉల్లంఘలనకు పాల్పడుతున్న అధికారిని ఇంకా కొనసాగిస్తే రూల్ ఆఫ్ లా అదుపు తప్పుతుందని,రంగనాథ్ స్థానంలో ఐజీ స్థాయి అధికారిని నియమిం చాలని తెలిపింది. కాగా, గతంలోను హైకోర్టు రంగనాథ్‌ను పద్ధతి మార్చుకోవాలని పలు మార్లు హెచ్చరించింది. కాగా, ప్రైవేట్ ఆస్తి వివాదంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వ్యవహారశైలిపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఒకే అంశానికి సంబంధించి ఏకంగా మూడు కోర్టు ధికరణ పిటిషన్లు దాఖలవడం అత్యంత తీవ్రమైన విషయమని వ్యాఖ్యానించింది.

- రంగనాథ్ స్థానంలో ఐజీ స్థాయి అధికారిని నియమించాలి
- కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఎంతమాత్రం సహించబోం
- ప్రభుత్వమైనా, ప్రభుత్వాధికారులైనా చట్టానికి అతీతులు కాదు
- నీటి వనరులు, నాలాలు, కాలువల పరిరక్షణ పేరుతో కోర్టు ఉత్తర్వులను పకనపెట్టి ప్రైవేటు భూముల్లోకి వెళ్లడం ఏ చట్టం ప్రకారం సమర్థనీయం
- యజమాని అనుమతి లేకుండా ప్రైవేటు భూమిలో అడుగు పెట్టరాదన్న ప్రాథమిక సూత్రం తెలియదా?
- హైడ్రా రంగనాథ్‌పై హైకోర్టు తీవ్ర ఆగ్రహం

## రాజ్యాంగ స్ఫూర్తితోనే విధులు నిర్వర్తిస్తున్నా

**ల్యాండ్ మాఫియా తప్పుడు సమాచారంతో కోర్టులను తప్పు దోవ పట్టిస్తోంది**

**హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్**



**హైదరాబాద్, జులై 27:** రాజ్యాంగ స్ఫూర్తితోనే తాను విధులు నిర్వర్తిస్తున్నట్లు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. ఆర్టికల్ 21, 48గా ప్రకారమే ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ చేస్తున్నట్లు ఆయన వివరించారు. నిజాయితీ, నిర్భయంతో పనిచేయడమే హైడ్రా ధైర్యం అని అభివర్ణించారు. తెలంగాణ హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సోమవారం హైదరాబాద్‌లో స్పందించారు.ఇప్పటి వరకు రూ.1.50 లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులను కాపాడామని తెలిపారు. 6 చెరువులను పూర్తిగా పునరుద్ధరించాం.. 20 చెరువుల పనులు కొనసాగుతున్నాయని వివరించారు. వేల ఎకరాల ప్రభుత్వ భూములను తిరిగి ప్రభుత్వానికి అప్పగించామని అన్నారు. బడా భూ కబ్జాదారులపై చర్యల వల్లే హైడ్రాపై దాడులు జరిగాయని పేర్కొన్నారు. ల్యాండ్ మాఫియా తప్పుడు సమాచారంతో కోర్టులను తప్పు దోవ పట్టిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.లోతుకుంటలో రూ.10 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడామని హైడ్రా కమిషనర్ వివరించారు. అనుమతులు లేకుండా హెరిటేజ్ గుట్టలను బ్లాస్టింగ్ చేశారని విమర్శించారు. స్థానికుల ఫిర్యాదుతోనే హైడ్రా చర్యలు చేపట్టిందని అన్నారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారే తనపై కోర్టు ధిక్కరణ కేసులు వేశారని పేర్కొన్నారు.తనపై మొత్తం 63 కోర్టు ధిక్కరణ కేసులు ఉన్నాయని గుర్తు చేశారు. ఈ కేసులన్నింటినీ చట్టపరంగా ఎదుర్కొంటానని స్పష్టం చేశారు. ఈ కేసుల వెనుక భూ కబ్జాదారులే ఉన్నారని ఆరోపించారు. కోర్టులపై తనకు సంపూర్ణ విశ్వాసం ఉందన్నారు. ప్రభుత్వం ఏ బాధ్యత అప్పగించినా 100 శాతం ఫలితాలు ఇస్తానని రంగనాథ్ చెప్పుకొచ్చారు. చెరువులు, పార్కులతోపాటు ప్రభుత్వ భూముల రక్షణే తమ లక్ష్యమని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరించారు.

# మతం మారితే ఎస్సీ హోదా పోయినట్టే

## స్పష్టంచేసిన సుప్రీంకోర్టు

**షెడ్యూల్డ్ కులాలకు చెందిన వ్యక్తి ఇతర మతంలోకి మారితే వారి ఎస్సీ హోదా తక్షణమే రద్దవుతుందని దేశ అత్యున్నత న్యాయ స్థానమైన సుప్రీంకోర్టు మరోసారి స్పష్టంచేసింది. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలను కాదని క్రిస్టి యానిటీ లేదా ఇతర మతాలను స్వీక రించిన వ్యక్తులకు ఎస్సీ రిజర్వేషన్లు, కుల ధ్రువీకరణ పత్రాలు చెల్లవంటూ గతంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన రివ్యూ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది.**

**న్యూఢిల్లీ :** షెడ్యూల్డ్ కులాలకు చెందిన వ్యక్తి ఇతర మతంలోకి మారితే వారి ఎస్సీ హోదా తక్షణమే రద్దవుతుందని దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు మరోసారి స్పష్టంచేసింది. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలను కాదని క్రిస్టి యానిటీ లేదా ఇతర మతాలను స్వీక రించిన వ్యక్తులకు ఎస్సీ రిజర్వేషన్లు, కుల ధ్రువీకరణ పత్రాలు చెల్లవంటూ గతంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన రివ్యూ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది.జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ మన్మో హన్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిష న్‌ను విచారించింది. 1950 నాటి రాజ్యాంగ ఉత్తర్వుల ప్రకారం.. హిందూ, సిక్కు, బౌద్ధ మతస్థులు మాత్రమే ఎస్సీ హోదాకు అర్హులని, మతం మారిన మరుక్షణమే ఎస్సీ హోదా, దాని ఆధారిత ప్రయోజనాలు ముగుస్తా యని స్పష్టం చేసింది. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో ఎలాంటి పొరపాటు లేదని వ్యాఖ్యానించిన ధర్మాసనం.. పునఃపరిశీలన పిటిష న్‌ను తోసిపుచ్చింది.ఒకవేళ ఎవరైనా తిరిగి ఎస్సీ హోదాను పొందాలంటే రాజ్యాంగం నిర్దేశించిన మూడు ప్రధాన నిబంధనలకు (పుట్టుకతో ఎస్సీ అయి ఉండటం, స్వచ్ఛందంగా తిరిగి సొంత మతంలోకి రావడం, మూల కుల సమా జం వారిని ఆమోదించడం) కట్టుబడి ఉండాలని ధర్మాసనం పేర్కొ న్నది. సుప్రీం కోర్టు వెలు వరిం చిన ఈ కీలక తీర్పు దేశ వ్యాప్తంగా ఉన్న రిజర్వేషన్ విధానాలు, మత మార్పిడి వ్యవ హారాలపై తీవ్ర ప్రభావం చూపనుంది.



# బుక్ చేసిన నాలుగు గంటల్లోనే సిలిండర్ డెలివరీ

## గుడ్ న్యూస్ చెప్పిన ఇండియన్ ఆయిల్

**ఢిల్లీ:** వినియోగదారులకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ కొత్త సేవను అందుబాటులోకి తీసుకొచ్చింది. 'ఇండేన్ ఎక్స్‌ట్రాలైట్ నౌ ' పేరుతో తేలికైన 10 కిలోల కాంపోజిట్ గ్యాస్ సిలిండర్‌ను ప్రవేశపెట్టడంతోపాటు బుక్ చేసిన నాలుగు గంటల్లోనే ఇంటికే డెలివరీ చేసే సేవను ప్రారంభించింది. ప్రస్తుతం ఈ సేవను ఎంపిక చేసిన నాలుగు నగరాల్లో ప్రారంభించినట్లు సంస్థ ప్రకటించింది.సంప్రదాయ ఉక్కు సిలిండర్లతో పోలిస్తే కొత్త 10 కిలోల కాంపోజిట్ సిలిండర్ బరువు తక్కువగా ఉంటుంది. దాంతో దాన్ని మోయడం, తరలించడం, వినియోగించడం మరింత సులభమవుతుందని ఇండియన్ ఆయిల్ తెలిపింది. గృహ వినియోగంతోపాటు చిన్న వ్యాపార అవసరాలకు కూడా ఇది అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నది. బుక్ చేసిన నాలుగు గంటల్లోనే సిలిండర్‌ను ఇంటికే అందించేలా కొత్త సేవను రూపొందించింది.ఈ సేవలో వినియోగదారులకు మరికొన్ని సౌకర్యాలు కూడా కల్పించారు. తమకు అనుకూలమైన డెలివరీ సమయాన్ని ఎంచుకునే అవకాశం కల్పించారు. డిజిటల్ విధానంలో సులభంగా బుక్ చేసుకునే సదుపాయం కూడా అందుబాటులో ఉంటుంది. దాంతో గ్యాస్ బుకింగ్ ప్రక్రియ మరింత పారదర్శకంగా, వేగంగా మారుతుందని సంస్థ తెలిపింది. ప్రస్తుతం పుణే, గురుగ్రామ్, ఇండోర్, కోయంబత్తూరు నగరాల్లో ఈ కొత్త సేవ అందుబాటులో ఉంది. వినియోగదారుల స్పందనను బట్టి త్వరలో మరిన్ని నగరాలకు విస్తరించనున్నట్లు ఇండియన్ ఆయిల్ వెల్లడించింది. అలాగే 5 కిలోల ఇండేన్ చోటూ సిలిండర్‌కు కూడా నాలుగు గంటల్లో డెలివరీ సేవను విస్తరించింది. చిన్న కుటుంబాలు, విద్యార్థులు, చిరు వ్యాపారులు ఎక్కువగా వినియోగించే ఈ సిలిండర్‌ను కూడా త్వరగా అందించేలా చర్యలు తీసుకుంది.



# దేశంలో త్వరలో ప్లాస్టిక్ కరెన్సీ

## ట్రయల్స్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్




**ఢిల్లీ:** దేశంలో త్వరలో ప్లాస్టిక్ లేదా పాలిమర్ కరెన్సీ నోట్స్ అందుబాటులోకి రానున్నాయి. ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రూ.10, రూ.20 విలువ కలిగిన ప్లాస్టిక్ లేదా పాలిమర్ కరెన్సీ నోట్లను ప్రయోగాత్మకంగా పరీక్షిద్దామని భారత రిజర్వ్ బ్యాంక్ చేసిన ప్రతిపాదనకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి సోమవారం లోక్‌సభలో ఒక లిఖిత పూర్వక సమాధానంలో వెల్లడించారు. ఈ ప్రయో గాల్లో భాగంగా రూ.10, రూ.20 డినామినేషన్లలో వంద కోట్ల చొప్పున పాలిమర్ నోట్లను ఆర్బీఐ జారీ చేయనుంది. భారతీయ వాతావ రణ పరిస్థితుల్లో ఈ నోట్ల మన్నిక, పనితీరును పరిశీలించడమే ఈ క్షేత్ర స్థాయి పరీక్షల ప్రధాన ఉద్దేశం. ఈ ప్రయోగాలు విజయ వంతమైతేనే వీటిని దేశవ్యాప్తంగా విస్తృత స్థాయిలో అందుబాటులోకి తీసుకురా వడంపై తుది నిర్ణయం తీసుకుంటారు. అయితే, ప్లాస్టిక్ పాలిమర్ నోట్లను ప్రవేశపెడుతున్నంత మాత్రా న ప్రస్తుతం చలా మణిలో ఉన్న కాగి తపు నోట్లను రద్దుచేసే ప్రతి పాదన ఏదీ లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది.కాగితపు నోట్లతో పాటే పాలి మర్ నోట్లు కూడా సమాం తరంగా చెలామణిలో ఉంటాయని మం త్రి వివరించా రు.సాధారణ కాగితపు నోట్లతో పోలిస్తే పాలిమర్ నోట్లు ఎక్కువ కాలం మన్నిక కలిగి ఉంటాయని, ఇవి సులభంగా పాడవ వని ఆర్బీఐ పేర్కొన్నది. ముఖ్యంగా తక్కువ విలువ కలిగిన నోట్లు త్వరగా చిరిగిపోతుండటంతో వాటిని తరచూ మార్చాల్సి వస్తోంది. పాలిమర్ నోట్ల వినియోగంవల్ల ముద్రణ, నిర్వహణ ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని ప్రభుత్వం భావిస్తోంది.

# జీహెచ్ఎంసి అలసత్వం..జలమండలి నిర్లక్ష్యం

**అక్రమ షెడ్లు..**

**రోడ్డుపై మట్టి కుప్పలు, మురుగు**

**దోమల విజృంభనతో**

**అంటు రోగాల బారిన పడుతున్న ప్రజలు**

**పట్టింపు లేని పాలకులు..**

**చోద్యం చూస్తున్న అధికారులు**

**వాస్తవం : రాజేంద్రనగర్**

జీహెచ్ఎంసి అలసత్వంతో అక్రమంగా వెలుస్తున్న గణేష్ విగ్రహాల తయారీ షెడ్లు. అధికారులు పట్టించుకోకపోవడంతో మట్టి కుప్పలతో దర్శనమిస్తున్న రోడ్లు. గుంతల మయమైన రహదారి. జలమండలి నిర్లక్ష్యంతో డ్రైనేజీ లీకేజీలు. తాగునీటి సరఫరా సమయంలో తాగునీటి వృధా మురుగునీటి ప్రవాహం. పక్కనే చెత్తాచెదారం. ఇవన్నీ చాలవన్నట్టు మురుగునీటి కుంటలు. ఇవన్నీ ఒకే చోట రాజేంద్రనగర్ మైలార్దేవ్పల్లి డివిజన్ లక్ష్మీగూడా లో హనుమాన్ దేవాలయం సమీపంలో దర్శనం ఇస్తాయి. నిబంధనలను తుంగలో తొక్కుతూ ఇష్టానుసారంగా వెలుస్తున్న గణేష్ విగ్రహాల తయారీ షెడ్లు. ఒడంగడ్డ నుండి లక్ష్మీ గుడా వెళ్లే దారిలో దుర్గా నగర్ ప్రాంతంలో రోడ్లను ఆక్రమిస్తూ వ్యాపారాలు కొనసాగుతున్నా పట్టించుకోని రెవెన్యూ శాఖ, జిహెచ్ఎంసి అధికారులు. అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంలో ఉన్న ఆంతర్యమేమిటోనని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. లక్ష్మీగూడాలో పాఠశాలల ఆవరణలో మురుగు, చెత్తాచెదారం సర్వసాధారణమైపోయాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. బ్రిలియంట్ స్కూల్ వద్ద ఉన్న మ్యాన్ హోల్ నుండి తాగునీటి సరఫరా సమయంలో డ్రైనేజీ నీరు ఉప్పొంగి ప్రవహిస్తుంది. కొన్ని నెలల తరబడి ఈ తంతు నడుస్తున్న పట్టించుకునే నాథుడే లేదని స్థానికులు వాపోతున్నారు. సమీపంలోనే కృత్రిమంగా ఏర్పడ్డ మురుగుకుంటలతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయని జనాలు మండిపడుతున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో సమస్యలు తీవ్రమవుతున్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.





జీహెచ్ఎంసి అలసత్వంతో అక్రమంగా వెలుస్తున్న గణేష్ విగ్రహాల తయారీ షెడ్లు. అధికారులు పట్టించుకోక పోవడంతో మట్టి కుప్పలతో దర్శనమిస్తున్న రోడ్లు. గుంతల మయమైన రహదారి. జలమండలి నిర్లక్ష్యంతో డ్రైనేజీ లీకేజీలు. తాగునీటి సరఫరా సమయంలో తాగునీటి వృధా మురుగునీటి ప్రవాహం. పక్కనే చెత్తాచె దారం. ఇవన్నీ చాలవన్నట్టు మురుగునీటి కుంటలు. ఇవన్నీ ఒకే చోట రాజేంద్రనగర్ మైలార్దేవ్పల్లి డివిజన్ లక్ష్మీగూడా లో హనుమాన్ దేవాలయం సమీపంలో దర్శనం ఇస్తాయి. నిబంధనలను తుంగలో తొక్కుతూ ఇష్టానుసారంగా వెలుస్తున్న గణేష్ విగ్రహాల తయారీ షెడ్లు. ఒడంగడ్డ నుండి లక్ష్మీ గుడా వెళ్లే దారిలో దుర్గా నగర్ ప్రాంతంలో రోడ్లను ఆక్రమిస్తూ వ్యాపారాలు కొన సాగుతున్నా పట్టించుకోని రెవెన్యూ శాఖ, జిహెచ్ఎంసి అధికారులు. అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిం చడంలో ఉన్న ఆంతర్యమేమిటోనని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.



## అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు పరిశీలించిన మంత్రి తుమ్మల



**వాస్తవం - ఖమ్మం ప్రతినిధి**



ఖమ్మం నగరంలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణపనుల పురోగతిని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఖమ్మం నగరంలో వరద గండం లేకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. గతంలో ఖానాపురం చెరువు అలుగు వరద పోటెత్తడంతో అనేక డివిజన్లు ముంపునకు గురయ్యాయన్నారు. వర్షాల వరద నీటిని తరలించేందుకు వంద కోట్లతో అండర్ గ్రౌండ్ పైప్ లైన్ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఖమ్మం నగరానికి తాగునీటి ఎద్దడి లేకుండా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్లు మంత్రి వివరించారు. కృష్ణానది నీరు సరఫరా కాని పక్షంలో గోదావరినీరు సరఫరా చేయనున్నట్లు వెల్లడించారు. గో దావరిజలాలు మున్నేటి వరకు తరలించామని తెలిపారు. ఖమ్మం లో వరదముంపు, తాగునీటి కష్టాలు శాశ్వతంగా పరిష్కరించనున్నట్లు మంత్రి తెలిపారు. రూ.200 కో ట్లతో అమృత్ పథకం పనులు సాగుతున్నాయన్నారు. ఆటోమేషన్ విధానంలో అమృత్ పథకం కింద రక్షిత తాగునీటి సరఫరా చేయ నున్నట్లు మంత్రి తెలిపారు. నగరంలో తాగునీటి పథకం, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా మంత్రి తుమ్మల ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం నగర పాలక సంస్థ పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రంజిత్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.






## మేడిపల్లి ప్రభుత్వ పాఠశాలకు సౌండ్ సిస్టమ్ విరాళం

**అందించిన కాటపాక కుమార్‌ను**

**అభినందించిన ప్రధాన**

**ఉపాధ్యాయులు సత్య ప్రసాద్**



**వాస్తవం : మేడిపల్లి :** మేడిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు నాణ్యమైన డిజిటల్ విద్య అందించాలనే లక్ష్యంతో స్కూల్స్ అభివృద్ధికి పాటుపడడం సామాజిక సేవా దృక్పథం కలిగిన మేడిపల్లి గ్రామస్తుడు కాటపాక కుమార్ డిజిటల్ క్లాస్‌రూమ్‌ల వినియోగానికి అవసరమైన సౌండ్ సిస్టమ్‌ను విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కాటపాక కుమార్ వాభావాన్ని అభినందిస్తూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సౌండ్ సిస్టమ్ ద్వారా డిజిటల్ పాఠాలు మరింత స్పష్టంగా విద్యార్థులకు చేరి, వారి అభ్యాస నైపుణ్యాలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.సమాజ అభివృద్ధికి విద్యే పునాది అని నమ్మి, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ముందుకు వచ్చే దాతలు మరెందరికో ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులుసత్యప్రసాద్ , సామాజిక విద్యావేత్త పంగ ప్రణయ్ కుమార్ ,యువ నాయకులు పంగ రాజు , కళ్ళేపల్లి నవీన్ , కాటపాక భరత్ ,కాటపాక సంపత్ , అభిషేక్ , విక్రమ్ స్కూల్ టీచర్స్ , స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## జనావాసాల మధ్య అక్రమ షెడ్ నిర్మాణం

**బోడుప్పల్ టౌన్ ప్లానింగ్ వైఫల్యమా?**

**అధికారుల మౌనంపై స్థానికుల ఆగ్రహం**



**వాస్తవం : మేడిపల్లి :** బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని శివశక్తి నగర్ కాలనీ ఫేజ్-1లో జనావాసాల మధ్య భారీ అక్రమ షెడ్ నిర్మాణం కొనసాగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా నివాస ప్రాంతంలో భారీ షెడ్లు, కమర్షియల్ నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపిస్తున్నారు.స్థానికుల కథనం ప్రకారం, నివాస ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా కమర్షియల్ షెడ్లు నిర్మించడం వల్ల భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్యలు, శబ్ద కాలుష్యం, అగ్నిప్రమాదాలు వంటి అనేక ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని చెబుతున్నారు.అయినప్పటికీ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించడం లేదని, అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని స్థానికులు ఆరోపిస్తున్నారు. బోడుప్పల్ సర్కిల్‌లో రోజురోజుకూ అక్రమ షెడ్లు, అనుమతి లేని కమర్షియల్ నిర్మాణాలు పెరుగుతున్నాయని, దీనిపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.జనావాసాల మధ్య నిర్మాణంలో ఉన్న ఈ అక్రమ షెడ్లను వెంటనే నిలిపివేసి, నిబంధనలకు విరుద్ధంగా ఉంటే కూల్చివేయాలని స్థానికులు కోరుతున్నారు. లేకపోతే పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.



# హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తొలగించండి

## హైకోర్టు సంచలన ఆదేశాలు

▶ 63 కోర్టు ధిక్కరణలపై ఉన్నత న్యాయ స్థానం ఆగ్రహం

▶ ఇన్ని ఉల్లంఘనలకు పాల్పడుతున్న అధికారిని ఇంకా కొనసాగిస్తే రూల్ ఆఫ్ లా అదుపు తప్పుతుంది

- రంగనాథ్ స్థానంలో ఐజీ స్థాయి అధికారిని నియమించాలి
- కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఎంతమాత్రం సహించబోం
- ప్రభుత్వమైనా, ప్రభుత్వాధికారులైనా చట్టానికి అతీతులు కాదు
- నీటి వనరులు, నాలాలు, కాలువల పరిరక్షణ పేరుతో కోర్టు ఉత్తర్వులను పకనపెట్టి ప్రైవేటు భూముల్లోకి వెళ్లడం ఏ చట్టం ప్రకారం సమర్థనీయం
- యజమాని అనుమతి లేకుండా ప్రైవేటు భూమిలో అడుగు పెట్టరాదన్న ప్రాథమిక సూత్రం తెలియదా?
- హైడ్రా రంగనాథ్‌పై హైకోర్టు తీవ్ర ఆగ్రహం

**తెలంగాణ హైకోర్టు సంచలన ఆదేశాలు జారీ చేసింది. వరుస వివాదాల నేపథ్యంలో హైకోర్టు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తొలగించాలని చీఫ్ సెక్రటరీని ఆదేశించింది. అర్హత కలిగిన మరో అధికారిని నియామించాలని ఆదేశించింది. 63 కోర్టు ధిక్కరణలపై ఉన్నత న్యాయ స్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇన్ని ఉల్లంఘలనకు పాల్పడుతున్న అధికారిని ఇంకా కొనసాగిస్తే రూల్ ఆఫ్ లా అదుపు తప్పుతుందని,రంగనాథ్ స్థానంలో ఐజీ స్థాయి అధికారిని నియమించాలని తెలిపింది. కాగా, గతంలోను హైకోర్టు రంగనాథ్‌ను పద్ధతి మార్చుకోవాలని పలు మార్లు హెచ్చరించింది. కాగా, ప్రైవేట్ ఆస్తి వివాదంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వ్యవహారశైలిపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఒకే అంశానికి సంబంధించి ఏకంగా మూడు కోర్టు ధికరణ పిటిషన్లు దాఖలవడం అత్యంత తీవ్రమైన విషయమని వ్యాఖ్యానించింది.**

**హైదరాబాద్:** తెలంగాణ హైకోర్టు సంచలన ఆదేశాలు జారీ చేసింది. వరుస వివాదాల నేపథ్యంలో హైకోర్టు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తొలగించాలని చీఫ్ సెక్రటరీని ఆదేశించింది. అర్హత కలిగిన మరో అధికారిని నియామించాలని ఆదేశించింది. 63 కోర్టు ధిక్కరణలపై ఉన్నత న్యాయ స్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇన్ని ఉల్లంఘలనకు పాల్పడుతున్న అధికారిని ఇంకా కొనసాగిస్తే రూల్ ఆఫ్ లా అదుపు తప్పుతుందని,రంగనాథ్ స్థానంలో ఐజీ స్థాయి అధికారిని నియమించాలని తెలిపింది. కాగా, గతంలోను హైకోర్టు రంగనాథ్‌ను పద్ధతి మార్చుకోవాలని పలు మార్లు హెచ్చరించింది. కాగా, ప్రైవేట్ ఆస్తి వివాదంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వ్యవహారశైలిపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఒకే అంశానికి సంబంధించి ఏకంగా మూడు కోర్టు ధికరణ పిటిషన్లు దాఖలవడం అత్యంత తీవ్రమైన విషయమని వ్యాఖ్యానించింది. కోర్టు ఉత్తర్వులను పదే పదే ఉల్లంఘించడం వెనుక కారణమేమిటని నిలదీసింది. ప్రైవేటు ఆస్తిలో జోక్యం చేసుకోవద్దని స్పష్టమైన ఉత్తర్వులు అమల్లో ఉన్నప్పటికీ వాటిని లెకచేయకుండా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించింది. కోర్టు ఉత్తర్వుల ఉల్లంఘన అలవాటుగా మారిందా? కోర్టు ధికరణనే పరిపాటిగా మార్చుకున్నారా? అంటూ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒకటి కాదు, రెండు కాదు, ఒకే అంశంపై మూడు కోర్టు ధికరణ పిటిషన్లు దాఖలవుతున్నాయంటే కోర్టు ఉత్తర్వుల పట్ల ఎంత నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారో స్పష్టమవుతున్నదని ఘాటుగా వ్యాఖ్యానించింది. కోర్టుల పట్ల ఎంత గౌరవం ఉన్నదో ఈ పరిణామాలే చెప్తున్నాయని పేరొంది. ఇక్కడ బాధితుడు పిటిషనర్ కాదని, స్వయంగా కోర్టేనని ధర్మాసనం స్పష్టం చేసింది.కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఎంతమాత్రం సహించబోమని రంగనాథ్‌కు తేల్చిచెప్పింది. ప్రభుత్వమైనా, ప్రభుత్వాధికారులైనా చట్టానికి అతీతులు కాదని స్పష్టం చేసింది. నీటి వనరులు, నాలాలు, కాలువల పరిరక్షణ పేరుతో కోర్టు ఉత్తర్వులను పకనపెట్టి ప్రైవేటు భూముల్లోకి వెళ్లడం ఏ చట్టం ప్రకారం సమర్థనీయమని ప్రశ్నించింది. యజమాని అనుమతి లేకుండా ప్రైవేటు భూమిలో అడుగు పెట్టరాదన్న ప్రాథమిక సూత్రం తెలియదా అని నిలదీసింది. ప్రభుత్వ భూమిని రక్షించడమే లక్ష్యమైతే ప్రైవేటు వ్యక్తిపై పోలీసు ఫిర్యాదు ఎందుకు చేశారని ప్రశ్నించింది.

# రాజకీయ నాయకుల కుట్రతో దేవేందర్ నగర్‌లో అఖిలపక్షం సమావేశం

**సమస్యలను వెలికి తీసే రిపోర్టర్ రా... బెల్ట్ షాప్ యజమానివా**

**వృద్ధుడిపై జరిగిన దాడి వీడియో ఎందుకు బయట పెట్టడం లేదు**

**తప్పుడు ఆరోపణలతో బెదిరిస్తే భయపడే ప్రసక్తే లేదు - జెన్న రాజు**

**బెల్ట్ షాపుల పై నోరు మెదపని అఖిలపక్షం రాజకీయ నాయకులు**

**నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న ప్రతి ఒక్కరిపై త్వరలో పరువు నష్టం కేసు నమోదు వేస్తా**

**వాస్తవం : మేడిపల్లి :** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీలోని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జెన్న రాజు, సోమవారం రోజున పత్రిక సమావేశంలో మాట్లాడుతూ... కొంత మంది రాజకీయ నాయకులు నాపై తప్పుడు ఆరోపణలు చేస్తూ గత నెల కింద గొడవ జరిగిందని దానికి నాకు సంబంధం ఉందని నోటికొచ్చినట్లు, మాట్లాడుతూ.. రాజకీయ నాయకులు మాట్లాడుతున్నారు. నాపై తప్పుడు ఆరోపణలు చేస్తూ పోలీసుల పై ఒత్తిడి చేసి కుట్రతో నాపై కేసు నమోదు చేయించినారు. ఆదివారం రోజున దేవేందర్ నగర్ కాలనీ లో అఖిలపక్షం పేరుతో సమావేశం ఏర్పాటు చేసి వివిధ పార్టీల నాయకులను పిలిపించి, నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న ప్రతి ఒక్కరిపై త్వరలో పరువు నష్టం, కేసు నమోదు వేస్తా అని అన్నారు. నేను మా తమ్ముడు గొడవలో లేను అని గత నెల క్రిందనే పత్రిక సమావేశంలో తెలపడం జరిగింది. అయినా కొంతమంది బోడుప్పల్ రాజకీయ నాయకులు కుట్రతో, నా ఎదుగుదలను చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారు. గొడవ జరగడానికి కారణం ఒక 65 సంవత్సరాలు వృద్ధుడు యాకయ్య, గృహప్రవేశం ఇంటి యజమానితో గొడవ ఎందుకు వచ్చిందో ఒక్క రాజకీయ నాయకుడు ఇప్పటివరకు నిజాయితీగా చెప్పలేదు. ఆ వృద్ధుడిపై దాడి జరిగిన సంఘటన కొంతమంది మహిళలు మీడియా ద్వారా కూడా ప్రకటించినారు. ఆ వృద్ధుడు గృహప్రవేశం ఇంటి యజమానిని తిట్టిన సిసి ఫొటోస్ ఎందుకు బయటకు పెట్టడం లేదు. వృద్ధుడిపై దాడి జరిగిన సిసి ఫొటోస్ వీడియోలు, ఎందుకు బయట పెట్టకుండా బెల్ట్ షాప్ యజమాని విష్ణు గౌడ్, రాజకీయం చేస్తూ, తప్పుడు ఆరోపణలు సృష్టించి, నిజం బయటపడితే బెల్ట్ షాప్ పై కేసు నమోదు అవుతుంది. దేవేందర్ నగర్ లో అఖిలపక్షం పేరుతో సమావేశం ఏర్పాటు చేసి ఇక్కడికి వచ్చిన రాజకీయ నాయకులు గతంలో దాడులు చేయలేదా, వాటి యొక్క వివరాలు నా దగ్గర ఉన్నాయి, కబ్జాలు చేసి అమ్ముకున్న పత్రాలు కూడా ఉన్నాయి, ఇక్కడికి వచ్చి పేద ప్రజల ముందు ఏమి ఎరగనట్టు నిజాయితీగా ఉన్నట్టు, వారిపై ఎలాంటి కేసులు లేనట్లు, నోటికొచ్చినట్లు మాట్లాడుతే... బెదిరిస్తే భయపడే ప్రసక్తేలేదని , త్వరలో మీ బండారమంతా మీ అవినీతి అంతా బయట పెట్టి తేల్చుకుంటా, అని అన్నారు. అఖిలపక్షం సమావేశంలో దేవేందర్ నగర్ కాలనీ లోని నివసించే ప్రజలు లేరు. ఒక పదిమంది, తప్ప , బోడుప్పల్ లోని మిగతా కాలనీ వాళ్ళంతా రావడం జరిగింది. ఇక్కడ గల్లీకో బెల్ట్ షాపు ఉన్న సంగతి ప్రతి రాజకీయ నాయకునికి తెలుసు గొడవ ఎందుకు వచ్చింది...? ఆ సమస్య ఎత్తడం లేదు. విష్ణు గౌడ్, రిపోర్టర్ కాదు ఒక బెల్ట్ షాపు నడుపుకునే యజమాని, ఆ విషయం ప్రతి రాజకీయ నాయకునికి తెలిసిన అయినా, నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. ఎందుకంటే ఇక్కడ కొంతమందికి గతంలో రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లుతో కొనుక్కున్నవారు. వారి యొక్క స్థలాలను, బోడుప్పల్ కు సంబంధించిన కొంతమంది రాజకీయ నాయకులు వాటిని తప్పుడు సంతకాలతో నోటరీ ద్వారా మళ్లీ అమ్ముకొని సొమ్ము చేస్తూంటారు. గతంలో కొనుక్కున్న రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ యజమానులు, నా దగ్గరికి వచ్చి ఇండ్లు కట్టియమని అడుగుతే వారి యొక్క స్థలంలో ఇండ్లు నిర్మించడం జరిగింది. బోడుప్పల్ రాజకీయ నాయకులు వాళ్లు చేసిన నోటరీ కొనుక్కున్నవారు. స్థలం దగ్గరికి రానివ్వకుండా వెళ్లగొట్టడంతో, ఈ బోడుప్పల్ రాజకీయ నాయకులు కొంతమంది, నాపై కక్ష కట్టి నా రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేకనే ఈ ఆరోపణలు చేస్తున్నారు. త్వరలో ఆధారాలతో వీరి బండారం బయటపెడతా అని తెలిపినారు.



## ఆరుతడి పంటల సాగుపై రైతులు దృష్టి పెట్టాలి

**మండల వ్యవసాయ అధికారి టి చందర్ రెడ్డి**



**వాస్తవం : చిగురుమామిడి:**

ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం కారణంగా తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని రైతులు నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని ఆరుతడి పంటలు వేయాలని మండల వ్యవసాయ అధికారి తాటిపెల్లి పున్నం చందర్ రెడ్డి సూచించారు.సోమవారం సుందరగిరి రైతు వేదికలో రైతు ముంగిట్లో నాణ్యమైన విత్తనాలు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న రైతులకు పంటల సాగుపై పలు సూచనలు చేశారు.నీటి వినియోగం ఎక్కువగా ఉండే వరి సాగును ఈ ఏడాది రైతులు తగ్గించుకోవాలన్నారు.తక్కువ నీటి వినియోగం,తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చే ఆరుతడి పంటల సాగుపై దృష్టి పెట్టాలన్నారు.రైతు ముంగిట్లోకి నాణ్యమైన విత్తనాలను తీసుకురావడమే ఈ మేళా ముఖ్య ఉద్దేశమన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిగురుమామిడి సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ పెసర్లు, కందులు,మొక్కజొన్న విత్తనాలను 50 శాతం రాయితీపై రైతులకు అందించాలన్నారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ మేలైన విత్తనాలను తీసుకొని అధిక దిగుబడులు పొందుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సుందరగిరి సర్పంచ్ జంగ శిరీష, వ్యవసాయ విస్తరణ అధికారి రాకేష్,వ్యవసాయ శాఖ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# మా 'పెద్దిని' కాపాడండి


**మాజీ సీఎం కేసీఆర్**

**యశోద ఆసుపత్రి డాక్టర్లకు నమస్కరించి విజ్ఞప్తి**

**ప్రపంచ స్థాయి వైద్యం అందిస్తున్నాం**

**మరో 48 గంటల తర్వాతే స్పష్టత.. వైద్యులు**

**వాస్తవం , హైదరాబాద్, జూలై 27:**



గుండెపోటు, తీవ్ర అస్వస్థతతో సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు స్వయంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం ఆస్పత్రికి వెళ్లారు. వైద్యులతో సుదీ ర్ఘంగా చర్చించిన తర్వాత.. మీరు ఖర్చుకు వెనకాడకుండా ఎలాంటి వైద్యాన్ని అయినను అందించి మా పెద్ది సుదర్శన్ రెడ్డిని కాపాడండి అని చేతులెత్తి నమస్కరిస్తూ వైద్యులను వేడుకున్నారు. దాదాపు 30 నిమిషాల పాటు ఆసుపత్రిలో ఐసీయూలో చికిత్స పొందు తున్న పెద్దికి అందుతున్న వైద్య సేవలను కెసిఆర్ పరిశీలించారు. వైద్యులు పెద్దికి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ప్రపంచ స్థాయి చికిత్స అందిస్తున్నామని కెసిఆర్‌కు తెలిపారు. గుండె ఊపిరితిత్తులు సహా ఇతర అవయవాలు స్పందిస్తున్నప్పటికీ.. మెదడు పూర్తిగా స్పందించడానికి మరో 48 గంటలు పట్టే అవకాశం ఉందని వివరించారు. పూర్తిస్థాయి ఆరోగ్య పరిస్థితిపై స్పష్టమైన సమాచారం ఇవ్వడానికి మరికొంత సమయం పడుతుందని కేసీఆర్‌కు తెలిపారు. వైద్యుల వివరాలు విన్న అనంతరం కెసిఆర్.. పెద్ది సుదర్శన్ రెడ్డి భార్య స్వప్న, కుమారుడు నిదర్శన్ రెడ్డి, కుమార్తె ధర్మి ష్ఠతో పాటు కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. ఆయన కోలుకుంటారు.. ధైర్యంగా ఉండండి.. అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా కేసీఆర్ వెంట బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## మూడు నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులు

**వీబిజీ రాంజీ ఉపాధి హామీ పథకం/ఎంజీఎన్ఆర్ఈజీఎస్ క్షేత్ర సహాయకులు**

**తక్షణమే బకాయి వేతనాలు విడుదల చేయాలని ఎంపీడీవోకు వినతిపత్రం**



**వాస్తవం: ఎల్కతుర్తి**

ఎల్కతుర్తి మండలంలోని పలు గ్రామాల క్షేత్ర సహాయకులకు మూడు నెలలుగా వీబిజీ రాంజీ ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహిస్తున్న క్షేత్ర సహాయకులకు వేతనాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని క్షేత్ర సహాయకుల సంఘం మండల అధ్యక్షులు ఎదురుగట్ల రాజేష్ ఆవేదన వ్యక్తం చేశారు. నిరంతరం క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందికి నెలల తరబడి జీతాలు చెల్లించకపోవడం అన్యాయమని ఆయన అన్నారు.బకాయి వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ క్షేత్ర సహాయకులు ఎంపీడీవో విజయ్ కుమార్‌కి వినతిపత్రం అందజేశారు. మూడు నెలలుగా జీతాలు అందక కుటుంబ పోషణ, పిల్లల విద్య, నిత్యావసర ఖర్చులు నిర్వహించడం చాలా కష్టంగా మారిందని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎదురుగట్ల రాజేష్ మాట్లాడుతూ, ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయి వేతనాలను విడుదల చేయాలని, లేకపోతే క్షేత్ర సహాయకులు పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. కష్టపడి పనిచేస్తున్న క్షేత్ర సహాయకుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీవో అనిత, ఎంపీడీవో విజయ్ కుమార్, క్షేత్ర సహాయకులు కిరణ్, సంపత్, రాజయ్య, సంతోష్, స్వరూప, చంద్రకళ, సదానందం, దాసకిరణ్, కొమరయ్య, క్రాంతి పాల్గొన్నారు.

# రేజింతల్‌లో శ్మశాన వాటిక స్థలం కేటాయించాలి

**గ్రామస్థులు మృతిచెందితే ఎక్కడ పెట్టాలో తెలియక నిత్యం నరకయాతన**

**ఆరడుగుల జాగకోసం గ్రామస్థుల ఆక్రందన**

**కలెక్టర్ పరిష్కారం చూపాలి : సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**

**జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సీపీఎం ఆధ్వర్యంలో గ్రామస్థులతో కలిసి ధర్నా**

**వాస్తవం : సంగారెడ్డి**

సదాశివపేట మండలం రేజింతల్ గ్రామంలో దళితులు, మైనార్టీలు, బీసీ, పేదల స్మశాన వాటిక సమస్య వెంటనే పరిష్కారం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వంను డిమాండ్ చేశారు. నేడు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద స్మశాన వాటికకు స్థలం కేటాయింపు చేయాలని ధర్నా చేసి కలెక్టర్‌కు వినతి పత్రం జరిగింది. ధర్నాకు ముందు కేకే భవన్ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ప్రదర్శన చేయటం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రేజింతల్ గ్రామంలో శ్మశాన వాటిక స్థలం కేటాయించాలని ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ తీర్మానం ప్రకారం సర్వే నెంబరు 149లో ఉన్న 4.09 ఎకరాలు ప్రభుత్వ భూమిని శ్మశాన వాటిక స్థలం వెంటనే కేటాయించాలని అన్నారు. స్వాతంత్రం వచ్చి 79 ఏళ్లు అవుతున్న కనీసం బొంద పెట్టుకోవడానికి జాగలేక ప్రజలు అనేక రకాల అవస్థలుపడుతున్నారని అన్నారు. ప్రభుత్వం మారిన ప్రజలు బ్రతుకులు మారటం లేదని అన్నారు. పేదలను పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. దళితులు బలహీన వర్గాలకు స్మశాన వాటికకు నిధులు కేటాయించాలని జీవోలు మార్గదర్శకాలు ఉన్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు ఇప్పటికైనా కలెక్టర్, ప్రజాప్రతినిదులు దృష్టి పెట్టి సమస్యను వెంటనే పరిష్కరించాలని అన్నారు. రేజింతల్ గ్రామం సమస్య పరిష్కారం అయ్యేంతవరకు సిపిఎం పార్టీ వెన్నంటి ఉంటదని ఉన్నారు గ్రామ ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. ప్రజా పోరాటానికి ఎంత పెద్ద వారైనా, ప్రభుత్వం అయినా తలవంచాల్సిందేనని అన్నారు. రేజింతల్ గ్రామంలో స్మశాన వాటిక సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం చేస్తామని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ప్రవీణ్ కుమార్ అన్నారు. ప్రభుత్వం వెంటనే సమస్యను పరిష్కరించకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం స్థలం కేటాయింపు చేయకపోతే ప్రజలే తిరుగుబాటు చేసి ఆక్రమిస్తారని అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ నాయకులు యస్. రమేష్ గౌడ్ పి.అశోక్, గ్రామ ప్రజలు వీర స్వామి, గోపాల్, భాస్కర్, సంయోజన్, మోహన్, రమేష్, బుచ్చయ్య, మానేయ, ఆనందం, శివయ్య, చంద్రయ్య, వినయ్ పాల్గొన్నారు.



## బూరుగుపల్లి జడ్పీహెచ్ఎస్‌లో
# కిచెన్ షెడ్ ప్రారంభం



**వాస్తవం -గంగాధర జూలై 27:**

గంగాధర మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్) బూరుగుపల్లిలో ఇటీవల నిర్మించిన కిచెన్ షెడ్‌ను గంగాధర మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) డి. రాము రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాము మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి అవసరమైన అదనపు తరగతి గదుల నిర్మాణంతో పాటు మరిన్ని మరుగుదొడ్ల నిర్మాణ అవసరాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, వాటి మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పదో తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, జీవిత లక్ష్యాలను సాధించాలంటే క్రమశిక్షణతో చదువుపై పూర్తి దృష్టి సారించాలని సూచించారు. ఇతర విషయాలపై దృష్టి మళ్లించకుండా చదువులో రాణించి, మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దూలం కళ్యాణ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ఎలిగేటి మల్లికార్జున, గ్రామ కార్యదర్శి మమత, ఉపాధ్యాయులు నగేష్, విజయ్ కుమార్, లక్ష్మీరాజం, జగదీశ్వర్ రెడ్డి, భూమయ్య, మంజుల, రాయ మల్లయ్య, ప్రవీణలత, రాజబాబు, మల్లేశం, సత్యనారాయణ, శ్రీధర్, లచ్చయ్యతో పాటు విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సుదర్శన్‌నగర్‌లో నిబంధనలకు విరుద్ధంగా
# జి ప్లస్ 6 పెంట్‌హౌస్ భవనం నిర్మాణం

**అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం**

**సెట్‌బ్యాక్‌లు లేకుండా నిర్మాణ పనులు**

**టౌన్ ప్లానింగ్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**వాస్తవం : శేరిలింగంపల్లి, జూలై 27**

శేరిలింగంపల్లి సర్కిల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న సుదర్శన్ నగర్ కాలనీ, రోడ్ నెంబర్ 3బి పరిధిలో బిల్డర్లు నిబంధనలకు విరుద్ధంగా జి ప్లస్ 6 పెంట్‌హౌస్ భవన నిర్మాణాన్ని చేపడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. భవన నిర్మాణంలో తప్పనిసరిగా ఉండాల్సిన సెట్‌బ్యాక్‌లను పాటించకుండా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వారు పేర్కొంటున్నారు. ఈ అక్రమ నిర్మాణం జరుగుతున్నప్పటికీ సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భవన నిర్మాణ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని వారు విమర్శిస్తున్నారు. ఇలాంటి అక్రమ నిర్మాణాల వల్ల భవిష్యత్తులో ప్రజల భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత అధికారులు స్థలాన్ని పరిశీలించి, నిబంధనలను ఉల్లంఘించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని వారు డిమాండ్ చేశారు. అలాగే సిఎంసి మున్సిపల్ కార్పొరేషన్ (సిఎంసీ) ఉన్నతాధికారులు ఈ వ్యవహారంపై దృష్టి సారించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## వేములవాడ రాజన్న ఆలయ
# ఉద్యోగులకు పదోన్నతులు



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ముగ్గురు ఉద్యోగులకు పదోన్నతులు లభించాయి. దేవస్థానం ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవి పదోన్నతి ఉత్తర్వులను సోమవారం జారీ చేసి, తన కార్యాలయంలో వారికి ఆర్డర్లను అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులుగా పారువెల్లి భాను శర్మ , సీనియర్ అసిస్టెంట్‌గా కూరగాయల శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్‌గా మేకల వెంకటేష్ పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా రమాదేవి పదోన్నతి పొందిన ఉద్యోగులకు వారి విధులు, బాధ్యతల గురించి వివరించి, దేవస్థానం అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో ఆలయ డీఈఓ నవీన్, ఏఈఓలు, సూపరింటెండెంట్లు, ఆలయ ఉద్యోగులు, ఉద్యోగుల యూనియన్ ప్రతినిధులు, అర్చకులు, వేద పండితులు పాల్గొన్నారు.

# అంధకారంలో జనగామ ప్రధాన రోడ్డు

**సోలార్ లైట్ల కోసం గుంతలు తవ్వి వదిలేసిన వైనం**

**పట్టించుకోని మున్సిపల్ కార్పొరేషన్, సింగరేణి**

**తక్షణమే లైట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్**

**సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్**

**వాస్తవం : గోదావరిఖని**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 6వ డివిజన్ జనగామ ప్రధాన రోడ్డు కు లైట్లు ఏర్పాటు చేయాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ కార్పొరేషన్ మరియు సింగరేణి ఆర్జీ వన్ అధికారులను డిమాండ్ చేశారు. నవంబర్ 2025లో ప్రధాన రోడ్డు వేసే సమయంలో రోడ్డు వెడల్పు కోసం రోడ్డుకు ఇరువైపులా ఉన్న విద్యుత్ మరియు సోలార్ లైట్లను మున్సిపల్ కార్పొరేషన్ మరియు సింగరేణి సిబ్బంది తొలగించారని నెలలు గడిచినా ఇంతవరకు ఇటు కార్పొరేషన్ అధికారులు అటు సింగరేణి ఆర్జీ వన్ అధికారులు గానీ తిరిగి లైట్లు ఏర్పాటు చేయకపోవడం విచారకరం అని ఆయన అన్నారు లైట్లు లేక చీకట్లో వెళ్ళేందుకు డివిజన్ ప్రజలు వృద్ధులు మహిళలు వివిధ అవసరాల కోసం గోదావరిఖనికి వెళ్లి తిరిగి వచ్చేటప్పుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. రాత్రి సమయంలో ప్రమాదాలు దొంగతనాలు జరిగే అవకాశం కూడా ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు/ ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలయాపన చేయకుండా తక్షణమే జనగామ ప్రధాన రోడ్డుకు సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజలతో కలిసి ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.




# నిలకడగా ‘ పెద్ది’ ఆరోగ్యం

**పరామర్శించిన మంత్రి సీతక్క, కేటీఆర్, హరీష్ రావు**



**వాస్తవం : హైదరాబాద్, జూలై 27:**

వరంగల్ జిల్లా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి ఆదివారం అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో మొదటగా హనుమకొండలోని రోహిణి ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాదుకు తరలించినారు. ప్రస్తుతం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్యులు తెలిపిన సమాచారం ప్రకారం పెద్ది ఆరోగ్యం నిలకడగా ఉందని తెలుపుచున్నారు. ఐసీయూలో ఉన్న ఆయనను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు, మాజీ మంత్రులు సబితా ఇంద్రా రెడ్డి , శ్రీనివాస్ గౌడ్, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్, మాజీ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డిలు పరామర్శించారు. అనంతరం పెద్ది కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు వైద్యులతో మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. పెద్ది సుదర్శన్ రెడ్డికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

# ఉద్యమ కేసుల ఉపసంహరణలో జాప్యం సరికాదు

**హనుమకొండ కోర్టు వద్ద జోరిక రమేష్ డిమాండ్**

**వాస్తవం : వరంగల్ ఉమ్మడి జిల్లా :**

తెలంగాణ ఉద్యమానికి సంబంధించిన 12 సంవత్సరాల నాటి కేసులో తెలంగాణ ఉద్యమకారులు, గ్రేటర్ వరంగల్ మాజీ కార్పొరేటర్, బీఆర్ఎస్ నాయకులు జోరిక రమేష్ , చాగంటి రమేష్ హనుమకొండ 3వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో ట్రయల్ సందర్భంగా హాజరయ్యారు. 2014 జూన్ 1న, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవానికి ఒక రోజు ముందు, హనుమకొండలోని ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్ బంగ్లా ఎదుట ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ధ్వంసం ఘటనపై సుబేదారి పోలీస్ స్టేషన్‌లో నమోదైన సీసీ నం. 3814/2022 కేసులో సాక్షులను న్యాయవాదులు క్రాస్ ఎగ్జామిన్ చేయగా, తదుపరి విచారణను ఆగస్టు 3, 2026కు కోర్టు వాయిదా వేసింది. ఈ సందర్భంగా జోరిక రమేష్ మాట్లాడుతూ, గత ఒక నెలలోనే ఇదే కేసులో నాలుగు సార్లు కోర్టుకు హాజరయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ కేసులను ఉపసంహరిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు కాలేదని విమర్శించారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో 99 శాతానికి పైగా ఉద్యమ కేసులు ఎత్తివేయగా, కొందరు అధికారుల నిర్లక్ష్యంతో కొన్ని కేసులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వెంటనే స్పందించి పెండింగ్ ఉద్యమ కేసులను ఉపసం హరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కే. కేశవరావు అధ్యక్షతన ఏర్పాటైన ఉద్యమకారుల గుర్తింపు కమిటీకి కాలపరిమితి లేకపోవడం వల్ల ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆరోపించారు. ఉద్యమకారుల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఆగస్టు 15న మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల తరఫున లీగల్ సెల్ న్యాయవాదులు గుర్రాల వినోద్, తండమల్ల శ్రీనివాస్, కట్కూరి చందు తదితరులు వకాల్తా పుచ్చుకున్నారు.



Publisher, Editor and Owned by Manasani Krishna Reddy, H No 4-81/1, Ramagundam, Elkalpalli, Karimnagar, Telangana - 505208.
Cell No - 8074124190 .. Editor : MANASANI KRISHNA REDDY

### ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులుగా

# సాతూరి వెంకన్న మాదిగ నియామకం

**వాస్తవం : ఎల్కతుర్తి**

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ అధ్యక్షతన హైదరాబాద్‌లో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటీ ముఖ్య నాయకుల సమావేశంలో హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన సాతూరి వెంకన్న మాదిగను ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా నియమించినట్లు ప్రకటించారు. ఈ సమావేశానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో మాదిగ జాతి అభివృద్ధి, విద్యా పురోగతి, సంక్షేమం, హక్కుల సాధన తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా నూతనంగా జాతీయ ఉపాధ్యక్షులుగా నియమితులైన సాతూరి వెంకన్న మాదిగ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగకు, రాష్ట్ర అధ్యక్షులు కేదాసి మోహన్ మాదిగకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మాదిగ జాతి అభ్యున్నతి, రిజర్వేషన్ హక్కుల పరిరక్షణ, విద్యా అభివృద్ధి, సామాజిక సంక్షేమ కార్యక్రమాల బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తానని ఆయన తెలిపారు. సంస్థ ఆశయాలు, లక్ష్యాల సాధనకు జాతీయ స్థాయిలో సమన్వయంతో సేవలందిస్తానని పేర్కొన్నారు. ఎల్కతుర్తి మండల ఎమ్మార్పీఎస్ నాయకులు సాతూరి వెంకన్న మాదిగకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో సంస్థ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



# గీతం నృత్య స్టూడియోలను ప్రారంభించిన కళైమామణి నందిని రమణి

**వాస్తవం : పటాన్‌చెరు:**

ప్రముఖ భరతనాట్య కళాకారిణి, పండితురాలు, కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత కళైమామణి నందిని రమణి, గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్‌ఎస్)లోని లలిత, ప్రదర్శన కళల విభాగం కొత్తగా స్థాపించిన నృత్య స్టూడియోను సోమవారం ప్రారంభించారు. ఈ అత్యాధునిక సౌకర్యాలు, కళావిద్యను బలోపేతం చేయడానికి, సృజనాత్మక అభ్యాసం, కళాత్మక నైపుణ్యం కోసం విద్యార్థులకు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను అందించడానికి గీతం నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తాయని ఆమె అభిప్రాయపడ్డారు. తొలుత ఆమె గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో కొత్తగా చేరిన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఇండక్షన్ కార్యక్రమంలో 'నృత్యం, సంస్కృతి, సమాజం' అనే అంశంపై స్ఫూర్తిదాయక ఉపన్యాసం చేశారు. నూతన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, నృత్యం, సంస్కృతి, సమాజం మధ్య ఉన్న విడదీయరాని బంధాన్ని నందిని రమణి అనర్గళంగా వివరించారు. ప్రదర్శన కళలు భారతదేశపు గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడంలో, అలాగే వ్యక్తిగత శీలాన్ని, సామూహిక గుర్తింపును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆమె నొక్కి చెప్పారు. ప్రఖ్యాత విదుషి టి. బాల సరస్వతితో తనకున్న అనుబంధానికి సంబంధించిన మధుర జ్ఞాపకాలను కూడా ఆమె పంచుకున్నారు. భారతదేశపు అత్యంత విశిష్టమైన శాస్త్రీయ నృత్య సంప్రదాయాలలో ఒకటైన దాని గురించి విద్యార్థులకు అరుదైన అంతర్దృష్టులను అందించారు. అలాగే పట్నం సుబ్రహ్మణ్య అయ్యర్ రచించిన బెహాగ్ రాగంలోని ఒక జావళి ఆకర్షణీయమైన ప్రదర్శనతో ఈ



కార్యక్రమం ముగిసింది. ఈ జావళిని ఆమె బాలమ్మ (విదుషి టి.బాలసరస్వతి) వద్ద నేరుగా నేర్చుకున్నారు. ఆమె ప్రదర్శన, విద్యార్థులు, అధ్యాపకులకు ప్రఖ్యాత బాలసరస్వతి శైలి యొక్క ప్రామాణిక అనుభూతిని అందించడమే గాక, ఉత్సాహభరితమైన ప్రశంసలను అందుకుంది. నందిని రమణి విజ్ఞాన దాయమైన సంభాషణకు లలిత, ప్రదర్శన కళల విభాగం హృదయపూర్వక కృతజ్ఞ తలు తెలియజేసింది. ఆమె పర్యటన, భారతదేశపు కాలాతీత శాస్త్రీయ నృత్య వారసత్వం పట్ల, సమకాలీన సమాజంలో దాని నిరంతర ప్రాముఖ్యత పట్ల విద్యార్థులలో లోతైన అవగాహనను పెంపొందించడానికి స్ఫూర్తినిచ్చిందని పేర్కొంది.

# నెహ్రూ నగర్ ప్రాథమిక పాఠశాలలో మెహందీ వేడుకలు

**వాస్తవం : సిరిసిల్ల**

సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూ నగర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం మెహేంది వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పాఠశాలలోని విద్యార్థులందరు మైదాకు పెట్టుకొని సందడి చేశారు. ఈ సందర్భంగా ఆషాడం మాసంలో మైదాకు పెట్టుకోవడం వల్ల ఉపయోగాలపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసాల హరి ప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నందిని, లావణ్య, స్వామి, జోషి కరుణ, రూప, తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థులకు వైద్య పరీక్షలు**

నెహ్రూనగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులందరికీ రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం లో భాగంగా వైద్య బృందం డాక్టర్ కృష్ణవేణి,ఫార్మసిస్ట్ విజయలక్ష్మి, ఏఎన్ఎం అనురాధ, ఆశా వర్కర్ అనిత లు సాధారణ వైద్య పరీక్షలను నిర్వహించి విద్యార్థులలోని దంత, నేత్ర,సాధారణ లోపాలను గుర్తించి





జనరల్ హాస్పిటల్‌కి రిఫర్ చేశారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసాల హరిప్రసాద్ ఉపాధ్యాయులు నందిని, లావణ్య,స్వామి, జోషి, కరుణ,రూప తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్

# నార్త్ దేవాదుల కాలువ ద్వారా సాగునీటి విడుదల

### మంత్రి పొన్నం ప్రభాకర్‌కు రైతుల కృతజ్ఞతలు

**వాస్తవం : ఎల్కతుర్తి**

ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాల రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ధర్మసాగర్ నార్త్ దేవాదుల కాలువ ద్వారా సాగునీటిని విడుదల చేయడం పట్ల రైతాంగం సంతోషం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ధర్మసాగర్ ప్రాజెక్టు వద్ద ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని నీటిపారుదల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... "దేవాదుల కాలువ ద్వారా నీటిని విడుదల చేయడం వల్ల ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాల్లోని వేలాది ఎకరాల్లో సాగవుతున్న వరి మరియు ఇతర పంటలకు సకాలంలో నీరు అందుతుంది. ఇది రైతులకు ఎంతో మేలు చేకూరుస్తుంది. రైతుల కష్టాలను, సమస్యలను వెంటనే గుర్తించి నీటి విడుదలకు ప్రత్యేక చొరవ తీసుకున్న రాష్ట్ర రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి, హుస్నాబాద్ శాసనసభ్యుల పొన్నం ప్రభాకర్‌కు రెండు మండలాల రైతాంగం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, ఎల్కతుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అంబాల శ్రీకాంత్, సీనియర్ నాయకులు డాక్టర్ రమేష్ బాబు, మాజీ ఉపసర్పంచ్, భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాజిరెడ్డి, సీనియర్ నాయకులు ప్రకాశ్ ముల్కనూర్ సర్పంచ్ ప్రమోద్ రెడ్డిలతో పాటు సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , స్థానిక రైతులు పాల్గొన్నారు.



## క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరాలి

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**వాస్తవం : రాజేంద్రనగర్**

క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సేవలు పథకాలు ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా అధికారులు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ అన్నారు. సోమవారం శంషాబాద్ మండల కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులతో చర్చించారు. గ్రామాల్లో పెండింగ్లో ఉన్న పనులను వేగవంతం చేసి ప్రజా సమస్యలను త్వరతగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు పారదర్శకమైన సత్వర సేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌ఓసి మంజూరు చేసిన ఆది శ్రీనివాస్

**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన వాసాల లక్ష్మి అనారోగ్యంతో అత్య వసర చికిత్స అవసరమైన విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించారు. నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రత్యేక చికిత్స అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వం నుండి రూ. 3,50,000 విలువైన ఎల్‌ఓసిని వైద్య ఖర్చుల కోసం వెంటనే మంజూరు చేయించారు. ఈ సహాయం అందించడంతో బాధిత కుటుంబ సభ్యులుఆది శ్రీనివాస్‌కి కృతజ్ఞతలు తెలిపారు.



## పగిలిన మిషన్ భగీరథ పైప్‌లైన్

### పట్టించుకోని అధికారులు

**వాస్తవం : వేములవాడ**

వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం వద్ద మిషన్ భగీరథ తాగునీటి పైప్‌లైన్ పగిలి భారీగా ఎగిసిపడుతున్న నీళ్లు పారుతోంది. పైప్ లైన్ బ్లాస్టింగ్ కావడంతో ఫౌం టేషన్‌గా ఎగిసిపడుతున్నాయి. విలువైన మిషన్ భగీరథ తాగునీటి పైపు వృథా అవు తున్నాయి. పట్టించుకోని సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతో పరిసర ప్రాంతాలు జలమయంగా మారాయి. జిల్లతాధికారులు స్పందించి మిషన్ భగీరథ సంబంధిత అధికారులు చర్యలు చేపట్టేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



## వరుణ యాగంకు ప్రత్యేక ఏర్పాట్లు



**వాస్తవం : వేములవాడ**

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో లోకకళ్యాణార్థం, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ మూడు రోజుల పాటు వరుణయాగాన్ని వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం ఏకాంతంగా నిర్వహించబడనుంది. అలాగే శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 30 నుండి ఆగస్టు 1 వరకు సత్వర సద్యఃసువృష్టి కోసం ఋష్యశృంగ ప్రతిష్ఠ, వరుణయాగం, వరుణ పర్జన్య జపానుష్ఠానాలు, హవనాలు, శ్రీ భీమేశ్వర స్వామివారికి సంతత ధారాభిషేకం నిర్వహించనున్నారు. మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు, విరాట పర్వ పారాయ ణాలు, ప్రవచన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. వరుణయాగ ఏర్పాట్లను దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎల్ రమాదేవి సోమవారం శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈ రాజేష్, ఏఈ రామకృష్ణారావు, ఆల య పర్యవేక్షకులు నరేందర్. ఆలయ ఇన్‌చార్జ్ స్థానాచార్యులు నమిలికొండ ఉమేష్, ఆలయ అర్చకులు, వేద పండితులు, ఉద్యోగులు పాల్గొన్నారు.




# సుందర గోదావరిఖని ఇదిగో..

## పదేండ్లుగా ఇదే దుస్థితి.. పట్టించుకున్న నాథుడు లేకపాయే

**వాస్తవం : గోదావరిఖని**

గోదావరిఖని 38వ డివిజన్ సింగరేణి క్వార్టర్స్ లైన్ రహదారి గత పది సంవత్స రాలుగా ఇదే పరిస్థితిలో ఉంది. చినుకు పడితే రహదారిపై బురద పేరుకుపోవ డంతో బస్తీ వాసులు, స్కూలుకు వెళ్లే పిల్లల వెళ్లేందుకు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షా కాలం వచ్చిన ప్రతిసారీ ఇదే సమస్య పునరావృతమ వుతున్నప్పటికీ శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని బస్తీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పక్కా రహదారి నిర్మాణం చేపట్టి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని వారు కోరుతున్నారు.





# విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తు

## 'అర్ధాకలితో ఏ బిడ్డా పాఠశాలకు వెళ్లకూడదు'

## 'పీపుల్స్ మార్చ్' నుంచే ప్రజాహిత ఇందిరమ్మ పథకాలు

## సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ప్రారంభించిన డిప్యూటీ సీఎం

**వాస్తవం - ఖమ్మం ప్రతినిధి**

'ఉచిత పథకాలనేవి రాష్ట్ర ప్రజలపై ప్రభుత్వం పెట్టే పెట్టుబడి' అని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క స్పష్టంచేశారు. మిడి మిడి జ్ఞానంతో తెలిసీ తెలియక చాలామంది ఉచితపథకాలపై విమర్శలు చేస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పరిశ్రమలు ప్రాజెక్టుల వంటివాటిపై పెట్టుబడి పెట్టినట్లుగానే పేదలు, దళితులు, వెనుకబడినవర్గాలు సహా రాష్ట్రంలో ప్రజలందరిపై ప్రభుత్వం పెట్టుబడి పెడుతుందన్నారు. పథకాలు ఆర్థికంగా, సామాజికంగా పేద ప్రజలు అభివృద్ధి చెందేందుకు దోహదంచేసేవిగా ఉంటాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పోషకాహార అల్పాహారాన్నందించే 'సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ సెంటర్' ను డిప్యూటీ సీఎం సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పుట్టిన ఏ ఒక్క బిడ్డ కూడా అర్ధాకలితో పాఠశాలకు వెళ్ల కూడదన్నదే కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ ప్రధాన ఆశయమన్నారు. విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ పిల్లల శారీరక, మానసిక వికాసం కోసం ఉదయమే రుచికరమైన, శుచి-శుభ్రతతో కూడిన పౌష్టికాహారాన్ని అందించేందుకు తమ ప్రజాప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. బడ్జెట్‌లో ప్రకటించిన విధంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత అల్పాహారం పథకం ప్రవేశపెట్టి మధిరలో ప్రారంభించినట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 27 లక్షల మంది విద్యార్థులకు ఒకే సమయానికి వేడిగా అల్పాహారం అందించడమనేది ఒక చారిత్రాత్మకమైన నిర్ణయమని, ఈ దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ అంశమన్నారు. ఒక కుటుంబంలో ఇద్దరు పిల్లలకు సమయానికి టిఫిన్ కట్టడమే తల్లిదండ్రులకు కష్టంగా మారిన రోజుల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 20 లక్షల మంది, రెసిడెన్షియల్ స్కూళ్లలోని 7లక్షల మంది పిల్లలతో కలిపి మొత్తం 27 లక్షల మందికి అల్పాహారం అందిస్తామన్నారు. హరే కృష్ణ మిషన్ భాగస్వామ్యంతో పకడ్బందీగా, అత్యంత పరిశుభ్రమైన వాతావరణంలో మెకనైజ్డ్ కిచెన్లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం మధిరలో తాత్కాలిక సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా 16 మండలాల స్కూళ్లకు వాహనాల్లో అల్పాహారం అందిస్తున్నట్లు వెల్లడించారు. రాబోయే 3 నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా శాశ్వత కిచెన్ నిర్మాణాలను పూర్తి చేసి విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారాన్ని అందించనున్నట్లు భట్టి విక్రమార్క చెప్పారు. పిల్లలకు అందించే అల్పాహారంతో పాటు పౌష్టికాహారం కోసం వారానికి 3 రోజులు పాలు, మరో 3 రోజులు రాగి జావను ప్రత్యేకంగా అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు చేసిన 'పీపుల్స్ మార్చ్' పాదయాత్రలో ప్రజలు పడుతున్న కష్టాలను కళ్లారా చూశానని భట్టివిక్రమార్క చెప్పారు. ఆసమయంలో బడుల దుస్థితి, నిరుద్యోగుల ఆవేదన, ఇల్లు లేని పేదల బాధలను విన్నానని, ఆనాడు తనమనసులో రూపుదిద్దుకున్న ఆలోచనలే నేడు పథకాలుగా మారుతున్నాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు ఇది మంచి కార్యక్రమమన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు ఆకలితో వస్తే ఏం వింటారనే మధ్యాహ్న భోజనం పథకం వచ్చిందని, కొనసాగింపుగా ఈ అల్పాహార పథకం వచ్చిందన్నారు. ప్రభుత్వ సౌకర్యాలు అందిపుచ్చుకుని పిల్లలు ఉన్నతంగా ఎదగాలన్నారు.ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ, పిల్లలకు శారీరక దృఢత్వం ఉన్నప్పుడే చదువు అబ్బుతుందన్నారు. ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి అల్పాహార పథకం దోహదపడుతుందని, ఇలాంటి మంచి కార్యక్రమం ఎల్లకాలం కొనసాగాలని కోరుకుంటున్నానన్నారు. వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ, పిల్లలు ఆరోగ్యాంగా ఉండాలని ప్రభుత్వం అల్పాహార పథకం అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో హరే కృష్ణ మూవ్ మెంట్ చారిటబుల్ ఫౌండేషన్, ది అక్షయ పాత్ర ఫౌండేషన్ అధ్యక్షులు సత్య గౌరచంద్రదాసస్వామిజీ మాట్లాడుతూ, ఇది అద్భుత పథకమని అన్నారు. ప్రతిరోజు విద్యార్థులను పాఠశాలకు రప్పించేలా ఈ అల్పాహారం ఉంటుందన్నారు. అల్పాహారంతో పాటు పాలు అందిస్తామని తెలిపారు. అల్పాహారం అందజేసే ప్రక్రియ, సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ పనితీరును ఈ సందర్భంగా స్వామీజీ వివరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సీఎండీ బుద్ధప్రకాశ్ జ్యోతి, హరేకృష్ణ మూవ్ మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ సీఈఓ కౌంతేయ స్వామీజీ, కార్పొరేషన్ చైర్మన్లు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాయల నాగేశ్వర రావు, డీఈఓ సదానందం, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, ట్రాన్స్కో ఎస్ఈ శ్రీనివాసచారి, ఆర్.అండ్.బి ఎస్ఈ యుగంధర్ రావు, జిల్లాఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, సీపీఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.









## సైన్ బోర్డులు ప్రారంభించిన

# కార్పొరేటర్ నెలకంటి రాము




**వాస్తవం : గోదావరిఖని**

ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు సోమవారం 38వ డివిజన్ హనుమాన్ నగర్ ,మల్లికార్జున నగర్ , అంబేద్కర్ నగర్, వినోబానగర్‌లలోని పలు కూడలిలలో అభివృద్ధిలో భాగంగా సైన్ బోర్డులను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ నెలకంటి రాము మాట్లాడుతూ ప్రజలకు ప్రాంతాల గుర్తింపు సులభంగా కావటం పాటు ప్రభుత్వ సేవలు అత్యవసర సేవలు మరియు సమర్థవంతంగా చేరేందుకు ఈ సైన్ బోర్డులు ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ సాయి కృష్ణ , తీట్ల ప్రకాష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పచ్చని తిమ్మాపూర్ మన లక్ష్యం

## -గ్రామ సర్పంచ్ కాపిల్ల శంకర్



**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో విబిజి రామ్ జీ పథకం కింద వన మహోత్సవంలో భాగంగా గ్రామ ఉపాధి హామీ పని ప్రదేశంలో సర్పంచ్ కాపిల్ల శంకర్, పాలకవర్గంతో పాటు ఉపాధి హామీ కూలీలు సోమవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాపిల్ల శంకర్ మాట్లాడుతూ...పచ్చని తిమ్మాపూర్ మన లక్ష్యం అని అన్నారు. "చెట్టు నరికితే శిక్ష.. చెట్టు పెంచితే రక్షణ ఒక మొక్క నాటితే ఒక జీవికి ఆశ్రయమని, పర్యావరణ పరిరక్షణ మన కర్తవ్యమని, పచ్చదనం పరిరక్షణ మన అందరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ హరీష్, విడిసి అధ్యక్షులు నల్లపు దివాకర్, వార్డు సభ్యులు విజయ జనార్దన్, నీలిమ అశోక్, జమున, తిరుపతి, గ్రామ పెద్దలు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# చందుర్తి నూతన స్పోర్ట్స్ క్లబ్ ఏర్పాటు



**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలో చందుర్తి గ్రామ స్పోర్ట్స్ క్లబ్ సోమవారం ఏర్పాటు చేశారు. స్థానిక క్రీడాకారులు రాకేష్, వెంకటేష్, యాకూబ్ ఆధ్వర్యంలో గ్రామ క్రీడాకా రులను సమన్వయపరిచి కమిటీ ఏర్పాటు చేశారు.ఈ కమిటీకి అధ్యక్షులుగా ఓరగంటి వెంకటేష్, ఉపాధ్యక్షులుగా నక్క యాకూబ్, ప్రధాన కార్యదర్శిగా మేడిశెట్టి శ్రీహరి, జాయింట్ సెక్రటరీగా గుగ్గిళ్ళ సాగర్, క్యాషియర్‌గా గొల్లపల్లి హరిబాబు నియమితులయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రానున్న కాలంలో గ్రామంలో యువకులను ఆటలవైపు నడిపించి ప్రతి సందర్భంలో వివిధ క్రీడల టోర్న మెంట్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పులి నరేష్, లింగంపల్లి విజయ్, బాల వేణి మహేష్, ఒట్టెల ప్రసాద్, బాల వేణి సందీప్, నక్క డిసి, మహమ్మద్ అమన్ పాల్గొన్నారు.

# నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు వ్యక్తి బలి

**వాస్తవం : రాజేంద్రనగర్**



మద్యం మత్తులో నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు ఓ వ్యక్తి బలైన ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఆదివారం అర్ధరాత్రి రాజేంద్రనగర్ డిసిపి కార్యాలయం సమీపంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అతివేగంగా వచ్చిన ఏరుపు రంగు స్కోడా రాపిడ్ (టీఎస్ 09 ఎఫ్బి 4554) కారు రోడ్డు దాటుతున్న గుర్తుతెలియని వ్యక్తిని బలంగా ఢీకొట్టడంతో స్పాట్ లోనే మరణించాడు. గమనించిన స్థానికులు కారుని వెంబ డించి డ్రైవర్ సాయి నితిన్ (22) ని పట్టుకున్నారు. అతని వెంట కారులో యువతి కూడా ఉన్నట్లు సమాచారం. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసుకున్న రాజేంద్రనగర్ పోలీసులు మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు.

# నేడు రుక్మిణి పాండురంగ స్వామి కళ్యాణోత్సవం

## హాజరుకానున్న మంత్రి దామోదర్



**వాస్తవం : అందోల్**

అందోల్ నియోజకవర్గంలోని చౌటుకూరు మండలం దేవుని అంగడిపేట గ్రామంలో శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగానే నేడు మంగళవారం నాడు రుక్మిణి సమేత శ్రీ పాండురంగ స్వామి కళ్యాణం రంగ రంగ వైభవంగా జర గబోతుంది. దీనికి రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజా నరసింహ హాజ రవుతారని దేవాదాయ కమిటీ సభ్యులు తెలిపారు. అది కూడా ఈ కళ్యాణానికి మంత్రి హాజరయ్యారని నేడు కూడా మంత్రి హాజరవుతారని తెలిపారు. వందలాది ఎల్ల చరిత్ర కలిగిన పాండురంగ స్వామి గుడి జాతరకు వేలదిగా భక్తులు తరలి వస్తున్నారు.

# వరంగల్‌లో ఉబర్ బైక్ సేవలు

**- ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**-మూడు అర్బన్ నగరాలకు మెరుగైన కనెక్టివిటీ**

**-తొలి 20 మంది రైడర్స్‌కు హెల్మెట్ల పంపిణీ**

**వాస్తవం : వరంగల్ ప్రతినిధి: జూలై 26**

ప్రముఖ క్యాబ్ సంస్థ ఉబర్, తెలంగాణ లోని వరంగల్‌లో తన బైక్ రైడ్ సేవలను అధికారికంగా ప్రారంభించే సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సోమవారం వరంగల్‌లో ఉబర్ బైక్ సేవలను ప్రారంభించారు. వరంగల్‌లో ఇప్పటికే ఆటో, కార్ బుక్కింగ్ సేవలు అందుబాటులో ఉండగా, ఇప్పుడు ఈ మైలురాయిని దాటి బైక్ సేవలు కూడా అందుబాటులోకి రావడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. గత కొన్ని రోజులుగా ఎమ్మెల్యే నాగరాజు, బండి చైతన్య రెడ్డి ఉబర్ ప్రతినిధులతో సంప్రదింపులు జరపగా, వారి ఆదేశాల మేరకు సోమవారం నుంచి వరంగల్ నగరంలో ఉబర్ బైక్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ నగరంలో ఈ ఉబర్ బైక్ సేవలు అందుబాటులోకి రావడాన్ని స్వాగతించారు. మూడు అర్బన్ నగరాలైన కాజీపేట, హన్మకొండ, వరంగల్ మధ్య సమర్థవంతమైన కనెక్టివిటీని పెంచడంలో ప్రభుత్వ-ప్రైవేట్ సహకారాలు దోహదపడతాయని అన్నారు. ముఖ్యంగా రైల్వే స్టేషన్లు, విమానాశ్రయానికి తొలి, చివరి మైలు కనెక్టివిటీని ఇవి అందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉబర్ బైక్ సేవలు అందిస్తున్న తొలి 20 మంది బైక్ రైడర్స్‌కు ఎమ్మెల్యే హెల్మెట్లను అందజేశారు. అలాగే నియోజకవర్గ ప్రజా సేవలో నిత్యం రోడ్డుపై ప్రయాణిస్తున్న తన సిబ్బందికి కూడా హెల్మెట్లను పంపిణీ చేశారు. వరంగల్ అభివృద్ధిలో భాగస్వామ్యమవుతున్న ఉబర్ బృందానికి విజయాలు కలగాలని ఆకాంక్షించారు. వరంగల్ నివాసితుల కోసం బైక్ రైడింగ్ సేవను ప్రారంభించినందుకు ఉబర్ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉబర్ బెంగుళూరు ప్రతినిధులు గీతు నిత్యానందన్, రాయుడు వేణుశ్రీ తేజ, వరంగల్ ఉబర్ ప్రతినిధులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.






# ప్రజావాణికి ఫిర్యాదు వచ్చిన అరగంటలోనే కలెక్టర్ స్పందన

**చిన్న బోనాల సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ**

**శ్రద్ధగా చదువుకోవాలని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచన**

**వాస్తవం : సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు సిరిసిల్ల మున్సిపల్ పరిధి చిన్న బోనాలలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో నీటి సరఫరాలో ఇబ్బందులు, ఇతర సమస్యలపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు వచ్చిన అరగంటలోనే స్పందించిన జిల్లా కలెక్టర్ ఆ విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. నేరుగా డైనింగ్ హాల్‌కి వెళ్లి విద్యార్థులు భోజనం చేస్తుండగా, వారితో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? నాణ్యతా ఎలా ఉంది? అని ఆరా తీశారు. బియ్యం, పప్పులు, కోడిగుడ్లు, నూనె ఇతర ఆహార పదార్థాల నాణ్యత, గడువు తేదీని తనిఖీ చేశారు. అక్కడి నుంచి విద్యార్థుల వసతి గదులకు వెళ్లి..టాయిలెట్లు పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యాలయంలో నీటి సరఫరాలో ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా ను పిలిపించి.. జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని వేములవాడ మహాత్మ జ్యోతి బాపూలే బాలుర గురుకుల రెసిడెన్షియల్ విద్యాలయంలో జిల్లా కలెక్టర్ ఇటీవల తనిఖీ చేసి.. నిర్వహణలో లోపాలను గుర్తించారు. విచారణ నివేదిక ఆధారంగా ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయాన్ని కలెక్టర్ గుర్తు చేశారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చిన్న బోనాల సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్‌ను జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. విద్యార్థులు, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. విద్యాలయం ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ప్రతి పాఠ్యాంశం కీలకమని ప్రణాళిక ప్రకారం చదవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. వసతులను సద్వినియోగం చేసుకొని.. విద్యలో రాణించాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత అవగాహనతో ఉండాలని స్పష్టం చేశారు.









# ప్రజలే అభివృద్ధికి న్యాయనిర్ణేతలు

**ప్రతి కాలనీకి మౌలిక వసతులే లక్ష్యం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**శాయంపేటలో రూ.1.12 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన**

**వాస్తవం : వరంగల్ ఉమ్మడి జిల్లా**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 31వ డివిజన్ శాయంపేట చౌరస్తా, వాసవి కాలనీలో సుమారు రూ.1.12 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాపాలనలో పట్టణం ఎంత అభివృద్ధి చెందిందో ప్రజలే బేరీజు వేసుకోవాలని, గత పరిస్థితులతో ప్రస్తుత అభివృద్ధిని పోల్చి చూడాలని సూచించారు. గతంలో రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక వసతుల లేమితో అనేక కాలనీలు ఇబ్బందులు ఎదుర్కొన్నాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి గల్లీ, ప్రతి కాలనీకి అభివృద్ధిని తీసుకెళ్లే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. స్లమ్ ప్రాంతాలు, ఎస్సీ కాలనీలు, వెనుకబడిన ప్రాంతాలు అనే తేడా లేకుండా సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక వసతులకు ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. కాజీపేట, సోమిడి, గొపాలపురం, శాయంపేట, దీన్‌దయాళ్ నగర్, సమ్మయ్యనగర్ తదితర ప్రాంతాల్లో ఇప్పటికే అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రజలు ఏ పార్టీకి ఓటు వేసినా, ఏ వర్గానికి చెందిన వారైనా అభివృద్ధి విషయంలో అందరూ సమానమేనని స్పష్టం చేశారు. గతంలో స్మార్ట్ సిటీ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించకపోవడం వల్ల నగరం నష్టపోయిందని, ప్రస్తుతం మాత్రం ప్రతి రూపాయి ప్రజల అభివృద్ధికే ఖర్చు అయ్యేలా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. వర్షాకాలం వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ నిధులు సాధించి అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తున్నామని, ప్రజలందరూ రాజకీయాలకు అతీతంగా పట్టణాభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# రైతులకు అందుబాటులో నాణ్యమైన విత్తనాలు

**మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య**

**వర్ధన్నపేట రైతు వేదికలో విత్తన మేళా**

**వాస్తవం, వర్ధన్నపేట, జూలై 27:**

ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సూచించిన మేరకు వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించి, తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య రైతులకు సూచించారు. రైతులకు అవ సరమైన నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వం అందుబాటులో ఉంచిందని తెలిపారు. సోమవారం వర్ధన్నపేట రైతు వేదికలో విత్తన మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. కంది, పెసర, అలసంద, మినుములు వంటి పప్పుధాన్యాలతో పాటు జొన్న, కొర్రలు, అండ్రు కొర్రలు, రాగులు, సజ్జలు వంటి చిరుధాన్యాలు, అలాగే ఉలవలు, కుసుమ, ఆముదం వంటి విత్తనాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో కూరగాయల సాగుకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్వో విద్యాసాగర్, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు, ప్రజాప్రతినిధులు



## ఎల్లారెడ్డిపేటలో కోటి సూర్య నమస్కారాల లక్ష్యం



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట:**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో 2027 నాటికి కోటి సూర్య నమస్కారాల లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని గ్రామ సర్పంచ్ ఎలగందుల నరసింహులు పిలుపునిచ్చారు. సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో యోగ జిల్లా కోఆర్డినేటర్ లింగేటి కృష్ణ, లంకం శ్రీహర్ష, నల్ల నాగుల రామచారి, యువరాజ్, సిశాంత్, సుజిత్, వేణు.ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్, వన్ మంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ నరసింహులు మాట్లాడుతూ ప్రతి ఇంటి నుంచి యోగ సాధనకు ప్రోత్సాహం అందించాలని, కోటి సూర్య నమస్కారాల లక్ష్య సాధనకు ఎల్లారెడ్డిపేట గ్రామం నుంచి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. యోగా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, ప్రతి ఒక్కరూ నిత్యం యోగా చేయాలని సూచించారు.యోగా చేయాలనుకునే వారు జిల్లా యోగ కోఆర్డినేటర్ లింగేటి కృష్ణను 996338212 నంబర్‌లో సంప్రదించాలని సర్పంచ్ నరసింహులు కోరారు.

**సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను**

# అధికారికంగా నిర్వహించాలి

**వరంగల్, హనుమకొండ కలెక్టర్లకు గట్టు నరేష్ వినతి**

**వాస్తవం, వరంగల్ కలెక్టరేట్, జూలై 27:**



బహుజన విప్లవ వీరుడు, స్వరాజ్య స్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహా రా జ్ జయంతి వేడుకలను ఆగస్టు 18న గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రభు త్వ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని కోరుతూ తెలంగాణ గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్‌లకు వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ గౌడ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గట్టు నరేష్ గౌడ్ మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ బహుజనుల ఆత్మ గౌరవానికి, పోరాట స్ఫూర్తికి ప్రతీక అని పేర్కొన్నారు. ఆయన చరిత్రను, త్యాగాలను నేటి తరాలకు తెలియజేసే విధంగా ప్రభుత్వం జయంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో బండారి జనార్ధన్ గౌడ్, చిర్ర సుమన్ గౌడ్, నాగ పూరి వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

# ఆగస్టు 3లోపు సర్ నమోదు పూర్తి చేయండి

**వరంగల్ పశ్చిమ ఓటర్లకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పిలుపు**

**వాస్తవం : వరంగల్ ఉమ్మడి జిల్లా :**



ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో ప్రతి అర్హుడైన ఓటరు తప్పనిసరిగా పాల్గొని ఆగస్టు 3లోపు తమ నమోదు పూర్తి చేసుకోవాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యం నుంచి నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రస్తుతం వరంగల్ పశ్చిమలో సర్ నమోదు శాతం ఆశించిన స్థాయిలో లేదని పేర్కొంటూ, ప్రజాస్వా మ్యంలో ప్రతి ఓటు విలువైనదని ఎవరూ ఈ అవకాశాన్ని నిర్లక్ష్యం చేయొద్దని కోరారు. ఆన్‌లైన్‌లో నమోదు చేయడంలో ఇబ్బందులు ఎదురైతే సమీప రేషన్ షాపుల్లో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌లు లేదా బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సంప్ర దించాలని సూచించారు. అక్కడ సిబ్బంది, బీఎల్‌ఓలు పూర్తి సహాయం అందిస్తారని తెలిపారు. కొత్తగా ఓటరుగా నమోదు కావాలనుకునే వారు ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, నివాసం మార్చుకున్న వారు సంబంధిత దరఖాస్తు ఫారాలను సమర్పిం చాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి అయోమయం లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి అర్హుడైన ఓటరు ఆగస్టు 3లోపు ూ×= నమోదు పూర్తి చేసి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో భాగస్వాములు కావాలని నాయిని రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**



**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 17 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని తెలిపారు.

### మృతి చెందిన ఆటో డ్రైవర్ కుటుంబానికి

# రూ.10 వేల ఆర్థిక సహాయం

**వాస్తవం : గోదావరిఖని, జులై 27:**
రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు (కేటీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "గిఫ్ట్ ఎ స్మైల్" కార్యక్రమంలో భాగంగా మృతిచెందిన, అనారోగ్యానికి గురైన 40 మంది ఆటో డ్రైవర్ల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన విషయం విదితమే. అయితే ఇటీవల మరో ఇద్దరు ఆటో డ్రైవర్లు మృతిచెందిన విషయం తెలుసుకున్న నేపథ్యంలో, వారిలో ఒకరైన ఇందిరా నగర్ ఆటో అడ్డాకి చెందిన గోపిశెట్టి మురళీధర్ కుటుం బానికి రూ 10,000ల ఆర్థిక సహాయాన్ని సోమవారం ఇందిరానగర్ ఆటో అడ్డాలో బీఆర్ఎస్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్



మేకల సమ్మయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జహిద్ పాషా, నీలారపు రవి, యువజన నాయకులు బూరుగు వంశీకృష్ణ, అబ్బాస్, వ్యాళ్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్, ఆటో కార్మిక సేవా సమితి అధ్యక్షుడు కడార్ల శ్రీధర్, ఇందిరానగర్ ఆటో యూనియన్ నాయకులు, పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కేటీఆర్ జన్మదినాన్ని సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహించడం ఆనందంగా ఉందని, అవసరంలో ఉన్న ఆటో కార్మిక కుటుంబాలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

### జైపూర్ రైతు వేదికలో ఒక్కరోజు ఆన్లైన్ శిక్షణ, అవగాహన కార్యక్రమాలు



**వాస్తవం : జైపూర్ :**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలో కమిషనర్, పి ఆర్ , ఆర్ డి , హైదరాబాద్, జిల్లా కలెక్టర్, మంచిర్యాల, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మంచిర్యాల ఆదేశాల ప్రకారం, సోమవారం రోజున వీబీ జి రామ్ జి /సీబీ పథకం కింద వికసిట్ భారత్ – గారంటీ ఫర్ రోజ్గారు, అజీవిక మిషన్ (గ్రామీణ ) యాక్ట్ 2025, జలసిరి వర్క్స్ పైన ఎంపిడిఓ, ఏపీఓ , ఈసీ , టీ ఏ, సి ఓస్ , పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు రైతు వేదిక, జైపూర్ నందు ఒక్క రోజు ఆన్లైన్ శిక్షణ మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంనకు ఎంపీడీవో జి.సత్యనారాయణ , ఎంపీఓ శ్రీపతి బాపు రావు,ఎం ఏ ఓ సయీద, గౌసియా,ఐసీడ్స్ సి ఓ కే గాయత్రి,ఏపీఓ బి బాలయ్య , ఈసీ రాజమౌళి,ఏ ఈ ఓ లు ఆ. స్రవంతి, సంధ్యా రాణి, అనూష,టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరయ్యారు.

# గనుల్లో భద్రత ప్రమాణాలు మరింత పటిష్టంగా అమలు చేయాలి

**- డిజిఎంఎస్ ఉజ్వల్ తాహ**

**వాస్తవం : గోదావరిఖని, జులై 27:**
గనుల్లో భద్రతా ప్రమాణాలు మరింత పటిష్టంగా అమలు చేయాలని డిజిఎంఎస్ ఉజ్వల్ తాహ సూచించారు. సింగరేణి భద్రతా వారోత్సవాల బహుమతుల ప్రదానోత్సవం సోమవారం ఎన్టీపిసిలోని శ్రీమయి రెసిడెన్సీలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టి ఉజ్జ్వల్ తాహ, సభాధ్యక్షులైన సింగరేణి డైరెక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం భద్రతా పతాకాన్ని ఆవిష్కరించి, ఏర్పాటు చేసిన భద్రతా ప్రదర్శన స్టాళ్లను సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీవై డిజి టి..ఆర్. కన్నన్, డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్) ఎం. తిరుమలరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్మెంట్) బి. వెంకన్న, ఐఆర్టీఎస్, డీజీఎంఎస్ (మైనింగ్) రీజియన్-2 డైరెక్టర్ డా. సగేష్ కుమార్ ఎం.ఆర్, డీజీఎంఎస్ (మైనింగ్) ఎస్సీజెడ్ డైరెక్టర్ అశోక్ కుమార్, డీజీఎంఎస్ (మైనింగ్) రీజియన్-1 డైరెక్టర్ డా. ఐ. సత్యనారాయణ, డీజీఎంఎస్ (ఎలక్ట్రికల్) డైరెక్టర్ రాజ్ కుమార్, డీజీఎంఎస్



(ఎలక్ట్రికల్) డైరెక్టర్ కె. మహేశ్వర రెడ్డి, డీజీఎంఎస్ (మెకానికల్) డైరెక్టర్ పంకజ్ కుమార్ జైన్, ఎస్సీడబ్ల్యూఐ అధ్యక్షుడు వి. సీతా రామయ్య, ఎస్సీఎంఎల్యూ ప్రధాన కార్యదర్శి బి. జనక్ ప్రసాద్, ఎస్సీడబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి కె. రాజ్కుమార్, సీఎంఓఏఐ అధ్యక్షుడు టి. లక్ష్మీ పతి గౌడ్, కార్పొరేట్ జనరల్ మేనేజర్ (సేఫ్టీ) కె. సాయిబాబు, రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ తదితరులు వేదికను అలంకరించారు. ఇందులో డీజీఎంఎస్ గీతం, సింగరేణి గీతం అనంతరం సేఫ్టీ ప్రతిజ్ఞ చేయించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన బొగ్గు గని కార్మికులకు నివాళులర్పిస్తూ రెండు నిమిషాల మౌనం పాటించారు. అనంతరం రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ స్వాగతోపన్యాసం చేయగా, కార్పొరేట్ జనరల్ మేనేజర్ (సేఫ్టీ) కె. సాయిబాబు వార్షిక భద్రతా నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా భద్రతా సావనీర్ను ఆవిష్కరించారు. తదుపరి ప్రముఖులు భద్రత ప్రాధాన్యతపై ప్రసంగించగా, ముఖ్య అతిథి ఉజ్జ్వల్ తాహ గనుల్లో భద్రతా ప్రమాణాలను మరింత పటిష్టంగా అమలు చే యాలని సూచించారు. సభాధ్యక్షులైన యల్ ఐ. వి సూర్యనారాయణ సింగరేణిలో భద్రతకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ ప్రమాదరహిత ఉత్పత్తే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భద్రతా పక్షో త్సవంలో విశేష ప్రతిభ కనబరి చిన గనులు, విభాగాలు, అధికా రులు, ఉద్యోగులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం డి.జీ ఉజ్వల్ థాను అందరూ కలిసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమం ముగింపులో డీజీఎం (పర్సనల్) కార్పొరేట్ ఎం. సత్య నారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామ కంఠం నివాసితులకు
రెవెన్యూ ఇబ్బందులు లేకుండా
# చర్యలు తీసుకోవాలి
కలెక్టర్‌ను కలిసిన డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్



**మేడిపల్లి : వాస్తవం :** మల్కాజ్గిరి కార్పొరేషన్ కీసర సర్కిల్‌లోని చంద్రపురి కాలనీ డివిజన్ మరియు జవహర్ నగర్ డివిజన్ పరిధిలో గ్రామ కంఠం భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్న ప్రజలకు రెవెన్యూ శాఖ నుంచి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని మేడ్చల్-- మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ జిల్లా కలెక్టర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ని కలిసి, గ్రామ కంఠం ప్రాంతాల్లో ఎన్నో ఏళ్లుగా నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్న కుటుంబాలు అధికార పరమైన సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కోకుండా చూడాలని కోరారు. ప్రజల సమస్యలను సానుకూలంగా పరిశీలించి, వారికి న్యాయం జరిగేలా తగిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ కి వివరించారు.ప్రజల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ప్రజలకు ఎలాంటి అన్యాయం జరగకుండా నిరంతరం వారి తరపున పోరాడుతామని తోటకూర వజ్రేష్ యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో చంద్రపురి కాలనీ డివిజన్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, జవహర్ నగర్ డివిజన్ అధ్యక్షులు శాంతి కోటేశ్వర్ గౌడ్, జిల్లా నాయకులు కల్లేపల్లి సదానంద్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ గొడుగు వేణు ముదిరాజ్, సీనియర్ నాయకులు రజిత గోపాల్, వినయ్ కుమార్, ప్రేమల శ్రీనివాస్, జి. కృష్ణ గౌడ్ , గండి సునీత, లత, జోగీ సునీత, భాస్కర్, సాయి కృష్ణ, మాధవ రెడ్డి, శ్రీనివాస్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
కుటుంబ సభ్యులతో కలిసి
ఎన్యూమరేషన్ ఫారం సమర్పణ



**పటాన్చెరు, జూలై 27(వాస్తవం):**
పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన ఓటరు వివరాలను ఎన్యూమరేషన్ ఫారంలో నింపి సంబంధిత ఎన్నికల అధికారులకు అందచేశారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

జర్నలిస్ట్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్టు సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్టు హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

# నెమలిని అటవీశాఖ అధికారులకు అప్పగించిన మధురానగర్ పోలీసులు

**వాస్తవం : జూబ్లీహిల్స్**
భారత వణ్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం నెమలి ఎక్కడైనా కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం ఇచ్చి వారి ద్వారా సంబంధిత వన్య ప్రాణ అధికారులకు అప్ప జెప్పాలి. అటువంటి సంఘటన జూబ్లీహిల్స్ నియోజక వర్గం లో జరిగింది.విషయానికొస్తే జూబ్లీహిల్స్ నియోజకవర్గం మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రహమత్ నగర్ ప్రాంతంలో ఉన్న ఫిష్ మార్కెట్ సమీపంలో నివాసముండే స్వామి ఇంటి వద్ద కనిపించిన నెమలి గురించిన సమాచారం సోమవారం స్థానికుల ద్వారా తెలుసుకున్న మధురానగర్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ తుకారం( హెచ్. సి. 841), హోంగార్డు శ్యామ్ సింగ్( హోం గార్డ్ 9825)లు కలిసి రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించి నెమలిని క్షేమంగా అదుపులోకి తీసుకున్నారు. ఆధీనంలో తీసుకున్న నెమలిని పోలీస్ స్టేషన్‌కి తీసుకొని వచ్చి కంట్రోల్ రూమ్‌కి సమాచారం అందించారు. కంట్రోల్ రూమ్ నుండి వచ్చిన సందేశం ఆధా రంగా అటవీశాఖ అధికారులకు సమా చారం అందించారు. పంచనామా ప్రాథమిక ప్రక్రియ అనంతరం నెమలిని అటవీ శాఖ అధికారుల సమక్షం( కేబిఆర్ పార్క్ ఉద్యోగులు అయిన సైదులుతో పాటు ధర్మారావు లకు)లో నెమలిని భద్రంగా వారికి అప్పగించారు. విషయం తెలియగానే సకాలంలో స్పందించిన మధురా నగర్ పోలీస్ స్టేషన్ పోలీసులను వారి పై స్థాయి అధికారులతో పాటు, ఈ విషయం తెలుసుకున్న పలువురు అభినందించారు.



## ఎలిగేన్స్ ప్రీమియర్ లీగ్ సీజన్-2
# విజేత పవర్ స్ట్రైకర్స్

**బాలకృష్ణ సారథ్యంలో వరుసగా రెండోసారి ఛాంపియన్‌గా పవర్ స్ట్రైకర్స్ ఘనవిజయం**
**లీగ్ నుంచి ఫైనల్ వరకు ఒక్క ఓటమి లేకుండా అద్భుత ప్రదర్శన**
**వికెట్ కీపింగ్‌లో నాగబాబు మెరుపులు... టోర్నీ బెస్ట్ కీపర్‌గా ప్రశంసలు**
**అత్యధిక పరుగులతో వినోద్, అత్యధిక వికెట్లతో దుర్గారావు సత్తా!**
**ఆల్‌రౌండర్ నరసింహ కీలక ప్రదర్శనతో జట్టు విజయాలకు బలమైన అండ**
**బండమందారంలోని శ్రీ వాసుదేవ క్రికెట్ గ్రౌండ్‌లో ఘనంగా ముగిసిన ఎలిగేన్స్ ప్రీమియర్ లీగ్--2 వేడుకలు**






**వాస్తవం : కుత్బుల్లాపూర్ ఆర్ సీ:**
బండమందారంలోని శ్రీ వాసుదేవ క్రికెట్ గ్రౌండ్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన ఎలిగేన్స్ ప్రీమియర్ లీగ్ (ఈపీఎల్) సీజన్-2 ఘనంగా ముగి సింది. శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నీలో ఐదు జట్లు క్రీడాస్ఫూర్తితో పోటీపడి అభిమానులకు ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లను అందించాయి. చివరికి బాలకృష్ణ నాయకత్వంలోని పవర్ స్ట్రైకర్స్ జట్టు అద్భుత సమిష్టి ప్రదర్శనతో వరుసగా రెండోసారి ఛాంపియన్‌గా నిలిచి తన ఆధిపత్యాన్ని మరోసారి నిరూపించింది. లీగ్ దశలో ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లోనూ విజయాలు సాధించిన పవర్ స్ట్రైకర్స్ జట్టు ఎనిమిది పాయింట్లతో పట్టికలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. అత్యుత్తమ నెట్ రన్‌రేట్ నమోదు చేసిన ఈ జట్టు అనంతరం జరిగిన నాకౌట్ దశలోనూ అదే జోరును కొనసాగించింది. సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్‌ల్లో ప్రత్యర్థులపై పూర్తి ఆధిపత్యం చెలాయించి టోర్నీ మొత్తం ఒక్క ఓటమి కూడా లేకుండా విజేతగా అవతరించింది. టోర్నీలో మన్నే స్ట్రైకర్స్--11 జట్టు రన్నరప్‌గా నిలవగా, ద ఎలైట్స్ ఆఫ్ ఎలిగేన్స్, ఫియర్‌లెస్ వారియర్స్ (ఎంపీటీ), రాక్ స్టార్స్ జట్లు కూడా పోటీతత్వాన్ని ప్రదర్శిస్తూ ప్రతి మ్యాచ్‌ను ఆసక్తికరంగా మార్చాయి. జట్ల మధ్య జరిగిన హోరాహోరీ పోటీ ప్రేక్షకులను చివరి బంతి వరకు ఉత్కంఠలో ముంచెత్తింది. పవర్ స్ట్రైకర్స్ విజయానికి ఆటగాళ్ల సమిష్టి కృషే ప్రధాన బలంగా నిలిచింది. ఆల్‌రౌండర్ నరసింహ బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో కీలక ప్రదర్శన చేసి జట్టు విజయాల్లో ప్రధాన పాత్ర పోషించాడు. వినోద్ టోర్నీలో అత్యధిక పరుగులు సాధించి అత్యుత్తమ బ్యాట్స్‌మన్‌గా నిలవగా, దుర్గారావు అత్యధిక వికెట్లు పడగొట్టి బౌలింగ్ విభాగంలో తన సత్తాను చాటుకున్నాడు. ఇక వికెట్ల వెనుక నాగబాబు ప్రదర్శించిన చురుకుదనం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మెరుపు వేగంతో చేసిన స్టంపింగ్స్, అద్భుత క్యాచ్‌లు, ఖచ్చితమైన వికెట్ కీపింగ్‌తో ప్రేక్షకులు, నిర్వాహకులు, సహచర ఆటగాళ్ల ప్రశంసలు అందుకున్న ఆయన టోర్నీ అత్యుత్తమ వికెట్ కీపర్ అవార్డును దక్కించుకున్నాడు. పవర్ స్ట్రైకర్స్ వరుస విజయాల్లో నాగబాబు పాత్ర విశేషమని క్రీడాభిమానులు కొనియాడారు. టోర్నీ మొత్తం యువ క్రికెటర్ల ప్రతిభ, జట్ల మధ్య ఆరోగ్యకరమైన పోటీ, క్రీడాస్ఫూర్తి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రతి మ్యాచ్ చివరి బంతి వరకు ఉత్కంఠ రేకెత్తించడంతో అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై క్రీడాకారులను ఉత్సాహపరిచారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో ఇలాంటి టోర్నీలు కీలక పాత్ర పోషిస్తాయని పలువురు క్రీడాభిమానులు అభిప్రాయపడ్డారు. టోర్నీని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకుడు శ్రీనివాస్ యాదవ్తో పాటు కమిటీ సభ్యులను పాల్గొన్న జట్లు, క్రీడాకారులు, అభిమానులు అభినందించారు. భవిష్యత్తులో ఎలిగేన్స్ ప్రీమియర్ లీగ్ను మరింత ఉన్నత స్థాయిలో నిర్వహించి యువ క్రీడాకారులకు జాతీయ స్థాయి అవకాశాలు కల్పించే దిశగా కృషి చేస్తామని నిర్వాహకులు తెలిపారు.